Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 237 | పేజీలు 8 | వెల : 5 | ఫిబ్రవరి 01 శనివారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

టారిఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



# అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

## అత్యంత శక్తివంతమైన దేవత వాసవీ కన్యకాపరమేశ్వరి



**అమరావతి:** జిల్లాలోని పెనుగొండలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కలియుగ పార్వతీదేవిగా అహింసా, శాంతి, సంపద గురించి చాటి చెప్పిన దేవతా వాసవి కన్యకా పరమేశ్వరి అని అన్నారు. 2600 ఏళ్ల క్రితం అహింస జరగకూడదని 102 మంది గోత్రీకులతో ఆత్మార్పణ చేసుకున్న మహిమాన్సురాలు వాసవి కన్యకాపరమేశ్వరి అని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆర్యవైశ్యులే కాకుండా అందరి భక్తుల మన్ననలు పొందుతున్న ఏకైక దేవత వాసవి కన్యకా పరమేశ్వరి అని చెప్పారు. తొలిసారిగా వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారిని దర్శించుకోవడం ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆర్యవైశ్యులు సమాజంలో కష్టపడి పనిచేసి నీతి నిజాయితీగా సంపాదించిన సంపాదనలో సమాజ శ్రేయస్సు కోసం ఖర్చు చేయటం వారి రక్తంలోనే ఉందన్నారు. ఆర్యవైశ్యులు ధనాన్ని ధర్మ కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని కొనియాడారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి తెలివితేటలతో అభివృద్ధి పరచాలన్నది ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం ప్రభుత్వం వాట్సప్ గవర్నర్స్ ప్రారంభించామని తెలిపారు. ఫోన్లలో పోస్టు చేసిన మెసేజ్‌కు తక్షణమే సమాధానం ఇస్తామన్నారు. 2047 విజన్ 2.0 స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నది ఆర్యవైశ్యులే అని వెల్లడించారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని ఆ కన్యకా పరమేశ్వరుని మొక్కుకున్నానన్నారు. అమ్మ ఆశీస్సులతో ఈ పెనుగొండ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కాగా.. ఉండవల్లి నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో పెనుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు నేతలు ఘన స్వాగతం పలికారు.

# దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్



2వ పే..

సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలి

మీడియాతో ప్రధాని మోడీ ఆకాంక్ష

## నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు



2వ పే..

## ఏపీకి ప్రత్యేక హెూదాపై ప్రశ్నించాలి

హెూదా ఇవ్వకపోతే కేంద్రానికి మద్దతు ఉపసంహరించు కోవాలి : షర్మిల



2వ పే..

# ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డిఎస్సీ నోటిఫికేషన్




**అమరావతి:** రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మార్చిలో పక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన

**టీచర్ల బదిలీలపై ట్రాన్స్‌ఫన్ యాక్ట్ తీసుకొస్తాం**

**జగన్ ఫీజు బకాయిలు 3వేల కోట్లు పెట్టారు**

**విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి**

వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. 'మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది' అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు.

తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు.

# తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు



2వ పే..

ఆర్జిత సేవలు, విఐపి దర్శనాలు రద్దు

టిటిడి పాలకమండి నిర్ణయం

## తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు

తిరుమల: రథసప్తమిని పురస్కరించుకుని రెండు లక్షల మంది వస్తారని అంచనా వేశామని టిటిడి ఛైరమన్ బిఆర్ నాయుడు అన్నారు. రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామన్నారు. టైం స్లాట్ టికెట్స్‌ను ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు రద్దు చేశామని తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శు క్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించు కుని ఏర్పట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ ఛైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4వ తేది జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించి నట్లు తెలిపారు. సప్త వాహనాలపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో ఊరేగి దర్శన భాగ్యం ఇస్తారని అన్నారు. రథసప్తమి నాడు ఉదయం 6:44 గంటలకు సూర్యోదయ గడియలు రానున్నాయని.. ఈ ఘడియల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయని చెప్పారు. రథసప్తమి సందర్భంగా 1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఘార్కింగ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించామని వెల్లడించారు. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నపానీయాలు వితరణ చేస్తామన్నారు. ఆలయ మాడ విధుల్లో చలవపందిళ్లు ఏర్పాటు చేశామని.. 8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతామన్నారు. తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని టీటీడీ పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# తాను కొడితే మామూలుగా ఉండదు



గజ్వేల్: తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో
బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్
నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. 'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగిన్లట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. భారాస హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయింది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయి. మరో నాలుగు నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. భూముల ధరలు బాగా పడిపోయాయి, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకెళ్తున్నారు. మళ్లీ పాత కాంగ్రెస్ మోపైంది. విద్యుత్ కోతలు ఉన్నాయి, తాగునీరు సరిగా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టులను పండపెట్టారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల కోసం పోరాడదాం. ఇప్పుడే కరెంటు కోతలు ఉంటే.. ఏప్రిల్, మే లో ఎలా ఉంటుందో? రాజ్యం అంటే ఇలానే ఉంటుందా? ఏడాది పూర్తయింది.. ఎండగట్టాలని మన వాళ్లు అంటున్నారు.
ఫిబ్రవరి నెలాఖరులో భారీ బహిరంగసభ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగడదాం. నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నాను. కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు. నేను ఎన్నో ప్రభుత్వాలను చూశాను కానీ, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎడాదిలోనే ఇంత
వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చింది. కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే జనాలు కొట్టేలా ఉన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి? కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు' అని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నేవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు.
'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. భారత శక్తిసామర్థ్యాలు మనకు విశేష గుర్తింపును ఇస్తాయి. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. మూడోసారి పార్లమెంట్‌లో సంపూర్ణ బ్జడెట్ ప్రవేశపెడుతున్నాం. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు
ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను' అని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు.

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది
వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది.

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటుచేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహకార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం'



అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచిందిభావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్ధతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

## నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు



అమరావతి:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరఫున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి నేడు ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం కానున్నారు. ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రతి పార్టీ తమ అగ్రనాయకులను రంగంలోకి దింపుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికలకు మరి కొన్ని రోజులు మాత్రమే ఉండడంతో జోరుగా ప్రచారం సాగుతోంది. పోటాపోటీలు ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రకటిస్తూ ఓటర్లను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిభ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

## ఏపీకి ప్రత్యేక హెూదాపై ప్రశ్నించాలి

**అమరావతి:** కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హెూదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హెూదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హెూదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హెూదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హెూదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హెూదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హెూదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెడితే కఠిన చర్యలు : డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

అమరావతి:సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. నూతన టెక్నాలజీ సహాయంతో రాష్ట్రాంలో నేరాలను అరికడతామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ పోలీసు శాఖలో ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ టెక్నాలజీతో పోలీసుల సేవలను కొనసాగిస్తామని కొత్త డీజీపీ అన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తానని పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తున్న ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశానని అన్నారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని వివరించారు. గడిచిన కొన్ని రోజులుగా సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పని చేశారని వివరించారు. క్రమ శిక్షణ, నిజాయితీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

## పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే

**న్యూఢిల్లీ:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ..దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని, ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. వచ్చే ఏడాది ఆర్థిక పరిస్థితులు మందకొడిగా ఉంటాయని అంచనా వేసింది. ఆర్థిక సర్వే ప్రకారం, 2024-25లో దేశీయ ఆర్థిక వ్యవస్థ మందకొడిగా కొనసాగే అవకాశం ఉంది. తయారీ రంగం బలహీనపడటం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడం వృద్ధి రేటును ప్రభావితం చేస్తోంది. 2024ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జిడిపి 8.2శాతంగా ఉంటే, కొత్త ఆర్థిక సంవత్సరంలో ఇది 6.4శాతం స్థాయికి తగ్గొచ్చని అంచనా వేసింది. రబీ పంట దిగుబడి బాగుంటే.. 2026 తొలి అర్థభాగంలో ఆహార పదార్థాల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖరీఫ్ పంట రావడంతో ఆహార పదార్థాల ధరలు తగ్గాయి. దీంతో 2024-25 నాలుగో త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను శనివారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను నిర్మలమ్మ సభకు సమర్పించనున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫ్లైర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణ భయాలు కాస్త తగ్గుముఖం పట్టొచ్చు. అయితే, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల రూపంలో ఇంకా ముప్పు పొంచే ఉంది. ప్రభుత్వ మూలధనం పెరగడం, వ్యాపార అంచనాలు మెరుగుపడటంతో పెట్టుబడులు పుంజుకుంటాయని అంచనా వేస్తున్నారు. దేశీయంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయంగా బలహీన డిమాండ్ నేపథ్యంలో గతేడాది తయారీ రంగం ఒత్తిడికి గురైంది. తయారీ రంగం నెమ్మదించడం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడంతో 2024-25లో భారత వృద్ధి రేటు 6.4శాతానికి పరిమితం కావొచ్చు. గత నాలుగేళ్లలో ఇదే అత్యల్పం. 2023-24లో వృద్ధి రేటు 8.2శాతంగా ఉండగా.. 2022-23లో 7.2శాతం, 2021-22లో 8.7శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఐపీఓ లిస్టింగ్‌లు గణనీయంగా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఐపీఓ లిస్టింగ్‌ల్లో మన వాటా 30శాతంగా ఉంది. 2023తో పోలిస్తే ఇది 17శాతం ఎక్కువ. గత ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీని వల్ల భారీ మౌలికవసతుల రంగాల్లో కేంద్ర మూలధన వ్యయం 2020 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 38.8శాతం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5853 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మాణం పూర్తి చేశారు. జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటివరకు 12 కోట్లకు పైగా
కుటుంబాలకు కొళాయిల ద్వారా తాగు నీరు సదుపాయం లభించింది. 2023-24లో నమోదైన 8.2శాతం వృద్ధి రేటితో పోలిస్తే గణనీయంగా తక్కువని చెప్పొచ్చు. ఆర్థిక సర్వే ప్రకారం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొన్ని బలమైన అంశాలు కూడా ఉన్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, సమతుల్య ఆర్థిక ఏకీకరణ, స్థిరమైన ప్రైవేట్ వినియోగం భారత ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయని పేర్కొంది. ఆర్థిక సర్వేలో కీలక అంశాలు గమనిస్తే.. తయారీ రంగం బలహీనత, పెట్టుబడుల తగ్గుదల ప్రధాన ప్రతికూలతలుగా మారనున్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం వృద్ధికి సహాయపడతాయి. ఇది ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితిని, ఎదురవుతున్న సవాళ్లను విశ్లేషిస్తుంది. అలాగే, సంస్కరణలు, అభివృద్ధికి సంబంధించిన మార్గదర్శకాలను అందిస్తుంది. కేంద్ర బ్జడెట్‌ను శనివారం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్నారు. పెట్టుబడి దారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి!

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

దినపత్రిక

## సంపాదకీయం

### బడ్జెట్ అంటే.....ప్రజల నడ్డి విరచడమేనా ?

బడ్జెట్ అంటే పన్నులతో పీక్కు తినడం అన్న భావన రూఢీ అయ్యింది. ఎక్కడి నుంచి ఏ రూపంలో ఎంత వసూలు చేయవచ్చో అన్న లెక్కలు కట్టి..దానికి కొంత జోడించి...కొన్ని పనులను కొంత కేటాయింపులు చేసి చూపడమే బడ్జెట్. ఈ లెక్కల ప్రకారం వచ్చే ఆదాయానికి, చెల్లించే ఖర్చులకు లెక్కల పొంతన కుదరాలి. నిజానికి ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన మొత్తాన్ని దేశాన్ని నడపడానికి ఉపయోగించాలి. జీతాలు, ఆస్పత్రులు, విద్యా, రైలు, రోడ్డు తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలి. అంతేగానీ ఉచితపథకాలతో దుబారా చేయరాదు. పన్నులు కూడా హేతుబద్దంగా ఉండాలి. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు ఉంటే...వారు పన్నులు కట్టలేని దుస్థితి ఏర్పడుతుంది. ఇకపోతే ప్రజలు సంపాదించు కున్న డబ్బుల్లో నేరుగా 30 శాతం ప్రభుత్వం లాగేసుకుంటుంది. ఉద్యోగుల నుంచి కూడా టిడిఎస్ ద్వారా నేరుగా లాగేసుకుంటుంది. అంటే మనం ఎంత సంపాదించినా ముందుగా 30శాతం బొక్క పెట్టుకోవాల్సిందే. అలాగే మనం పెట్టుకునే ఖర్చులకు లెక్కలు చెప్పుకోవాలి. ఇలా ఏటా మన సంపాదన నుంచి కాబూలీవాల వడ్డీలాగా చెల్లించుకోవాల్సిందే. తేడా వస్తే ప్రభుత్వం వారు దాడి చేసి, కేసులు పెట్టి వేధించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా మన ఆర్థిక చట్టం నిర్దేశించుకున్నాం. అందుకే ఇన్‌కమ్ ట్యాక్స్ అనగానే ఉద్యోగులు, వ్యాపారులు భయపడుతుంటారు. నిజానికి ఇలాంటి భయాలు లేని ఆదాయపు చట్టం రావాలి. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వాటిని ఎలాగే కంట్రోల్ చేయడం లేదు. కనీసం పన్నుల భారం అయినా తగ్గుతుందా అంటే అదీ ఉండడం లేదు. కట్టిన డబ్బులతో అధికారంలో ఉన్న నేతలు వారి జల్సాలకు ఎక్కువగా వినయోగిస్తున్నారు. మంత్రులు, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, రాష్ట్రపతి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలకు కూడా మనం చెల్లించే పన్నుల నుంచే జీతభత్యాలు చెల్లించాలి. ఉద్యోగులకు కూడా జీతాలు, పెన్షన్లు కూడా ఇందులో నుంచే ఇవ్వాలి. ఇవి గాకుండా దేశంలో ఏ పని చేపట్టాలన్నా ఇందులో నుంచే ఖర్చు చేయాలి. ఇవన్నీ సమతూకం పాటించేలా, లెక్కలు బేరీజు వేసుకుని బడ్జెట్ రూపొందిస్తారు. ఈ క్రమంలో దేశ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్న బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. శుక్రవారం రాష్ట్రపతి ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి.ఫిబ్రవరి 1న అంటే శనివారం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఏటాలాగానే పేద, మధ్యతరగతి ప్రజలు తమకు చేకూరే లబ్ధి గురించి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే చాలా మందికి బడ్జెట్ లెక్కలు పెద్దగా అర్థం కావు. బడ్జెట్‌లో దేనికి పెంచారు..దేనికి తగ్గించారు అని చూస్తుంటారు. సిగరెట్లు, మద్యం వంటి వాటికి ఏటా పన్నుపోటు తప్పదు. ఎలక్ట్రానిక్స్ తదితర దిగుమతి వస్తువలపైనా సుంకాలు పెంచుతూనే ఉంటారు. ఇలా పత్రికల్లో వచ్చిన, లేదా టీవీల్లో వచ్చిన వార్తల ఆధారంగా ప్రజలు బడ్జెట్ గురించి బేరీజు వేసుకుంటారు. తమ జేబులకు ఎంత చిల్లు పడబోతున్నదో లేక్కలేసుకుంటారు. స్థూలంగా చెప్పాలంటే బడ్జెట్ ఇదే. కొన్ని ప్రధాన అంశాలపై దృష్టి పెట్టగలిగితే బ్జడెట్ గురించి తెలుసుకునే అవకాశం లభిస్తుంది. వాటిలోని గణాంకాలను అర్థం చేసుకోగలిగితే ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందు కు దేనిపై దృష్టి పెట్టాలో అర్థమవుతుంది. రుణాలు కాకుండా ప్రభుత్వ మొత్తం ఖర్చులు దాని ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఆర్థికలోటు ఏర్పడుతుంది. అప్పులు తెచ్చి వాటిని భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకూ ఉంటుంది. ఇందులో రాబడి ఎంత..ఖర్చులు ఎంత అన్నది లెక్కలు వేస్తారు.బడ్జెట్లో ఆర్థికలోటును జీడీపీలో 4.9 శాతంగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక లోటుపై కేంద్రం ఏం చెప్తుందోనని మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. అంవటే ఈ లోటు ఎలా పూర్తి చేస్తారన్నదే ఇక్కడ ప్రశ్న. అందుకు పన్నులు వేయడం వంటివి ప్రధానంగా ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక లోటును తీర్చుకునేందుకు పలు రకాలుగా రుణాలు సేకరిస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం స్థూల రుణ బడ్జెట్ రూ. 14.01 లక్షల కోట్లుగా ఉంది. కాగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన స్థూల రుణ బ్జడెట్ గురించి మార్కెట్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కేంద్రం పన్నుల ద్వారా ప్రభుత్వ నిర్వహణకు అవసరమయ్యే ఆదాయం సమకూర్చుకుంటుంది. 2024-25 బ్జడెట్‌లో స్థూల పన్ను ఆదాయాన్ని రూ.38.40 లక్షల కోట్లుగా కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.07 లక్షల కోట్లు, పరోక్ష పన్నుల ద్వారా రూ.16.33 లక్షల కోట్లు వస్తాయని అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయం రూ.11.1 లక్షల కోట్లుగా కేంద్రం అంచనా వేసింది. అయితే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 2024 మొదట్లో ఖర్చులు బాగా నెమ్మదించాయి. దీనికి ఎన్నికల కోడ్ కారణమనే చెప్పొచ్చు. కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో మూలధన వ్యయం ప్రకటనపై ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది కేంద్రం వివిధ పథకాలు, అభివృద్ధి పనుల కింద ఎంత ఖర్చు చేయనుందో బడ్జెట్ సమావేశాల్లో తెలియనుంది. 2024లో సాధారణ ప్రభుత్వ రుణం- జీడీపీ నిష్పత్తి 85 శాతం ఉండగా.. అందులో ఒక్క కేంద్ర ప్రభుత్వ రుణమే 57 శాతంగా ఉంది. నిర్మలా సీతారామన్ 2024-25 బడ్జెట్ ప్రసంగంలో 2026-27 నుంచి జీడీపీలో ద్రవ్యలోటు తగ్గించేందుకు నిరంతరం ప్రయత్నిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. స్తు, సేవల పన్ను అంటే జీఎస్టీ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.10.62 లక్షల కోట్లకు చేరుకుంటుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. కావున 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీఎస్టీ రాబడి భారీగానే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. భారతదేశ జీడీపీ వృద్ధి రేటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 10.5 శాతంగా కేంద్రం అంచనా వేసింది. కాకపోతే వాస్తవ జీడీపీ వృద్ధి 6.4 శాతంగా ఉంటుందని ఆర్థిక పండితులు చెబుతున్నారు. అయితే జిఎస్టీ పన్నులు తలకు మించిన భారంగా ఉన్నాయి. హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ లాంటి వాటిపైనా 18శాతం జిఎస్టీ విధించడం వల్ల సామాన్యులు గగ్గోలు పెట్టినా కేంద్రం పట్టించుకోలేదు. మొత్తంగా పన్నుల హేతుబ్దీకరణతో పాటు, ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేసినప్పుడే ప్రజలకు ఊరట కలుగుతుంది. అలాగే ధరల స్థిరీకరణకు చర్యలు కూడా అవసరం. ఈ రకమైన చర్యలు లేకుండా ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు.

## ప్రజా రవాణా సంస్థలో డ్రైవర్గా 29 సంవత్సరాలు, 26 సంవత్సరాలు పని చేసి 31/01/2025 నాడు పదవీ విరమణ పొందినారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జనవరి 31 శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్టిసి డిపో డ్రైవర్లు వి. పి. సి. రెడ్డి (వేణు ముద్దల ప్రేమ చంద్రారెడ్డి) , మరియు అల్ - హాజ్ - వై. ఎస్.ఆజాం గార్లకు నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ తరపున డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కాలంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న ట్రాఫిక్కు అనుగుణంగా 29 సంవత్సరాలు, మరియు 26 సంవత్సరాలు డ్రైవర్ వృత్తిని పూర్తిచేసుకుని మీరు ఇరువురు పదవీ విరమణ గావిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని డిపో మేనేజర్ సి. మద్దిలేటి నాయుడు పేర్కొన్నారు. ఈ విషయానికి వస్తే డ్యూటీలో ఉండగానే హజ్ యాత్రను పూర్తి చేసి సక్రమంగా డ్యూటీలను చేసి పదవి విరమణ గావిస్తున్న వై. ఎస్. ఆజామ్ శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానిక్ ఫోర్ మెన్ ఆంజనేయులు, ఇంచార్జ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆర్. ఎల్లప్ప, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో అధ్యక్ష, కార్యదర్శి ఎస్.ఎం.రఫిక్, ముస్తాక్ అహ్మద్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎంఎస్ వాసులు, ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ డిపో కార్యదర్శి పి. ఎం. భాష, వై. ఎస్. ఆర్. కార్యదర్శి సి. రాముడు, మహేష్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వందలాది ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు హాజరై వారి ఊరికి పదవి విరమణ శుభాకాంక్షలు చెప్పారు.

## నిర్మాణ పనులను వేగవంతం చేయండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



గత ప్రభుత్వంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు.శుక్రవారం బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామ సమీపంలోనిర్మాణంలోఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను,ప్రభుత్వ ఐటిఐ కళాశాలను,ఎంఎస్ఎంఈ సెంటర్ నుమరియు హెచ్ కొట్టాల గ్రామ సమీపంలోనిర్మాణంలోఉన్న వాల్మీకి భవనాన్ని పరిశీలించి పెండింగ్ పనులపై ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి,డిఈ ప్రసాద్ రెడ్డి,ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలోగురుకుల పాఠశాలను సందర్శించినప్పుడు విద్యార్థులకు త్రాగునీరు,టాయ్ లెట్స్ సమస్య ఉందని చెప్పడంతో వాటిని పరిష్కరించమని సుమరుబ్148 టాయ్ లెట్స్ పూర్తి అయినట్లు తెలిపారు.అయితే ప్రస్తుతం పాఠశాలలోలో వోల్టేజ్ విద్యుత్ సమస్య ఉందని చెప్పడంతో విద్యుత్ ఉన్నతాధికారులతోచర్చించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. పది,ఇంటర్మీడియట్ చదువు తున్న వెనుకబడిన విద్యార్థులపై దృష్టిపెట్టి మంచి ఫలితాలు సాధ్వించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.ఫిబ్రవరి చివరి నాటికి గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తిఅవుతుందని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశాల నిర్మాణంపై ప్రభుత్వానికి నివేదిక అందించామని అన్నారు.ఐటీఐ కళాశాల,వాల్మీక భవన నిర్మాణ పనులు త్వరలోపూర్తి చేసేవిదంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏఈ మధు,ఎంపీడీవోఫజుల్ రహిమాన్,పాల్గొన్నారు.

## మిడుతూర్ లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.... గిత్త జయ సూర్య.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు**



జనవరి 31:నంద్యాల జిల్లా మండల కేంద్రమైన మిడుతూరులో కందుల కొనుగోలు కేంద్రాన్ని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు ధరలు రాకపోవడంతో దళారులను నమ్మి పంటను వారికి అమ్ముకోవడంతో మధ్య దళారులు ఐపీలు పెట్టి రైతులను నష్టపుచ్చుతున్నారని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారికి మద్దతు ధరను కల్పిస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రైతులు పండించిన పంటలను అమ్ముకునేందుకు మార్క్ పెట్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలలో క్వింటాలు 7550 ప్రకారం నాపేడ్ కొనుగోలు కేంద్రంలో పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులకు సూచించారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు పండించిన కంది పంటను 40 కింటాలు ఒక రైతు అమ్ముకోవచ్చని ఆయన తెలిపారు. దళారులకు పంటలను అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవలసినదిగా ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మండల కన్వీనర్ ఖాతా రమేశ్ రెడ్డి ,సర్వోత్తమ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,మనోహర్ రెడ్డి ,ఇ ద్రుస్ ,రవీంద్రబాబు ,నాగేంద్ర ,భూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లతో పాటు తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ దశరథ రామయ్య ,నందికొట్కూర్ విజయ శేఖర్, ఏఓ పీరు నాయక్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లేబర్ కోడులను అమలు చేయాలనే బిజెపి ప్రభుత్వం ఆలోచన విధానాన్ని విరమించుకోవాలి.

**ఎస్.మునేప్ప ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి జనవరి 31**




శుక్రవారంకేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 5,వ తేదీన పార్లమెంటులో పెట్టిన కార్మిక వ్యతిరేక బడ్జెట్ కాపీలను దగ్ధం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మిగనూరు సిపిఐ కార్యాలయంలో ఎఐటియుసి పట్టణ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించడం ఈ సమావేశానికి తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)పట్టణ కార్యదర్శి జి.రంగన్న పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడులను ఏప్రిల్ 1 వ తేదీ నుండి అమలు చేయాలని బిజెపి ప్రభుత్వ ఆలోచనలు విరమించుకోవాలని 44 కార్మిక చట్టాలు అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధి,వైద్య, ఆరోగ్య, విద్యా రంగాలకు 2020- 26 బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, అసంఘటితరంగా కార్మికులకు కూడా పీఎఫ్ ఈఎస్ఐ చట్టాన్ని అమలు చేస్తూ పిఎఫ్,ఈఎస్ఐ పెన్షన్ కార్మికులకు పెన్షన్ డబ్బులు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపి వేయాలని ప్రధాన డిమాండ్ల సాధన కొరకు ఫిబ్రవరి 5వ తేదీన పది కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు బజారి,నరసింహులు, వెంకటేష్, రాజు,సుంకన్న, మరియు పట్టణంలో ఉన్న ఏఐటీయూసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం పట్టణ ఏఐటీయూసీ నూతన కమిటీనీఏకగ్రీవంగా ఎన్నుకున్నారువర్కింగ్ ప్రెసిడెంట్: వీరేష్‌గౌరవాధ్యక్షులు: దాదావలిఅధ్యక్షులు: నరసింహారెడ్డి. ఉపాధ్యక్షులు: ఈరన్న,శివ రంగస్వామి,కార్యదర్శి: విజయేంద్ర సహాయ కార్యదర్శిలు: వీరాంజనేయులు,లోకేష్, అమృత, సుంకన్న, కోశాధికారి: నరసింహ గౌడ్‌వీరితోపాటు 33 మంది కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు.

## ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించండీ. కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జనవరి 31.**






తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహాల వద్ద, వాణిజ్య సముదాయాల్లోను ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కమిషనర్ మౌర్య పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 33 వ వార్డు స్కావెంజర్స్ కాలని, రైల్వే కాలని, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లోని గృహాలకు, వాణిజ్య సముదాయాలకు ప్రతి రోజు వాహనాలు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తమ సిబ్బందికి అందించాలని అన్నారు. దుకాణాల వద్ద చేత బుట్టలను పరిశీలించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరు చెత్త బుట్టలు వాడాలని అన్నారు. మురుగు కాలువలు మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్కావెంజర్స్ కాలని వాసులకు కావాల్సిన అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.రాజు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివనీలకంఠ ఎంపిక చేశారు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జనవరి 31 శుక్రవారం పట్టణంలోని స్థానిక వైయస్సార్సీపి కార్యాలయంలో బుట్ట ఫౌండేషన్ అధినేతగా శివ నీలకంఠ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మునిసిపల్ వైస్ చైర్మన్ %ద% నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ ఆహమ్మద్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఖాసీం బేగ్ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ, “మా మీద నమ్మకంతో ఈ గౌరవ పదవులు అందించిన బుట్టా శివనీలకంఠ గారికి మనసారా కృతజ్ఞతలు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తాము” అని తెలిపారు. లి పార్టీకి, ప్రజలకు సేవ చేసే ఈ అవకాశాన్ని అందించినందుకు మేమెప్పుడూ రుణపడి ఉంటామని, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్,గడ్డం నారాయణ రెడ్డి,విరుపాక్షి రెడ్డి,అల్తాఫ్,హనీఫ్,ఆర్.యస్. భాష,మహబూబ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ విషయం కోసమే పోల్..



తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య జోరుగా విమర్శలు నడుస్తున్న వేళ.. తెలంగాణ కాంగ్రెస్ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పెట్టిన పోల్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ పోల్ ఫలితాల్లో.. పోల్ పెట్టిన కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు రాగా.. ఫామ్ హౌస్ పాలనగా పేర్కొన్న బీఆర్ఎస్‌కే ఎక్కువ ఓట్లు రావటం గమనార్హం. ఈ నేపథ్యంలో.. గులాబీ నేతలు సంధిస్తోన్న సెటైర్లకు కాంగ్రెస్ సోషల్ మీడియా ఛైర్మన్ మన్నె సతీష్ తనదైన శైలీలో కౌంటర్ ఇచ్చారు.

తెలంగాణ కాంగ్రెస్ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పెట్టిన పోల్ ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. పోల్ రిజల్ట్స్‌లో అనూహ్య ఫలితాలు రావటం అందరినీ కాస్త ఆశ్చర్యపర్చగా.. మరోసారి అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నెట్టింట విమర్శలు మొదలయ్యాయి. పోల్ రిజల్ట్‌ను పోస్ట్ చేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కారుపై ప్రజలు ఎంత వ్యతిరేకంగా ఉన్నారన్నదానికి ఈ ఫలితాలే నిదర్శనమని బీఆర్ఎస్ పోస్టులు పెడుతుండగా.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఛైర్మన్ మన్నె సతీష్.. గులాబీ నేతలకు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు.

గురువారం (జనవరి 30న) రోజున గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన మన్నె సతీష్.. టీపీసీసీ పోల్ ఫలితాలను బీఆర్ఎస్ సోషల్ మీడియా పబ్లిసిటీ చేయడం సంతోషంగా ఉందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అసలు రూపం తెలుసుకోవడం కోసమే తాము ఈ పోల్ పెట్టినట్టుగా పేర్కొన్నారు. పోల్ ద్వారా బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు ప్రచారం ప్రజలకు తెలిసిపోయిందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అమెరికా నుంచి నడుస్తుందని సతీష్ ఆరోపించారు. బ్రాడ్ యూజర్స్‌తో ఫామ్ హౌస్ పాలన కావాలని ట్యాగ్ చేయించినట్టు పేర్కొన్నారు. ఇది ఏ పార్టీకి, ఏ నాయకుడి గురించో పెట్టలేదని.. కేవలం పరిపాలన విధానం గురించి మాత్రమే తాము పోల్ పెట్టినట్టు సతీష్ స్పష్టం చేశారు.

ప్రజల వద్దకు పాలన కావాలా..? ఫాంహౌస్ పాలన కావాలా..? అని చాలా స్పష్టంగా, క్లుప్తంగా పోల్ పెట్టామని. ఈ పోల్‌తో ఏ నాయకుడికి సంబంధం లేదని మన్నె సతీష్ స్పష్టం చేశారు. సమాజం పట్ల బాధ్యత ఉన్నవారు ఎవరూ.. ఫాంహౌస్ పాలన కావాలని కోరుకోరని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ నేతలు కావాలనే నకిలీ ఖాతాల ద్వారా డబ్బులిచ్చి మరీ.. నెటిజన్ల చేత ఫాంహౌజ్ పాలన కావాలని రియాక్ట్ అయ్యేలా చేసినట్టుగా సతీష్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేత కొంతం దిలీప్.. ప్రభుత్వ డబ్బులు రూ.13 కోట్లు ఖర్చు పెట్టాడని ఆరోపించారు.

కానీ.. కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు స్వచ్ఛందంగా పనిచేస్తున్నారని మన్నె సతీష్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సోషల్ మీడియా పార్టీ లైన్‌లోనే పని చేస్తోందని చెప్పుకొచ్చారు. లేదంటే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాను తొక్కుతామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా మొత్తం పెయిడ్ బ్యాచేనంటూ కామెంట్ చేశారు సతీష్.

# హైటెక్ సిటీ తరహాలో.. టెకీలకు పండగే..!



సాఫ్ట్‌వేర్ రంగానికి హైదరాబాద్ నగరం కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. ఇప్పటికే దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో తమ సంస్థలు నడిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో మరికొన్ని దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులు పెట్టుకునేందుకు ముందుకొచ్చాయి. ఈ మేరకు.. లక్షా 78 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగినట్టు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. ఈ క్రమంలోనే.. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలక ప్రకటన చేశారు.

హైదరాబాద్ శివార్లలో కొత్తగా 2 ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌లో రూ.100 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన "డ్యూ" సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో మంగళవారం (జనవరి 30న) సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఐటీ రంగంలో దూసుకెళ్లిపోతున్న హైదరాబాద్‌లో పెట్టుబడుల కోసం ప్రముఖ కంపెనీలు ముందుకు వస్తున్నాయని.. ఇందులో భాగంగానే హైటెక్ సిటీ తరహాలో నగర శివార్లలో కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. ఈ ఐటీ పార్కుల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై అధికారులు అధ్యయనం చేస్తారన్నారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు మెరుగైన రవాణా సౌకర్యాలు కూడా కల్పిస్తామని చెప్పుకొచ్చారు.

ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. పెట్టుబడులతో ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటివరకు ప్రత్యేక పాలసీ లేకపోవడంతో పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారని అభిప్రాయపడిన మంత్రి శ్రీధర్ బాబు.. ప్రత్యేక పాలసీని రూపొందించి పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తామని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీకి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తామని శ్రీధర్‌బాబు తెలిపారు.

మరోవైపు.. రాష్ట్ర ప్రభుత్వ పన్నుల వసూలు, ఇతర రాబడి మార్గాల్లో ఆదాయం నష్టపోకుండా "అలెరియా ఏఐ" టెక్నాలజీ దోహదపడుతుందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అలెరియా ఏఐ సంస్థ ప్రతినిధులు మంగళవారం (జనవరి 30న) సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు ఎదుట "అలెరియా ఏఐ" సాంకేతికతపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆఫ్‌లైన్‌లో పనిచేసే ఈ టూల్‌ను ప్రభుత్వ విభాగాలతో అనుసంధానం చేస్తే పన్ను, ఆదాయ రాబడిలో నష్టపోతున్న 30 శాతాన్ని తిరిగి పొందవచ్చని సంస్థ ప్రతినిధులు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల్లో కూడా లబ్దిదారుల ఎంపికలో అర్హులు మాత్రమే ప్రయోజనం పొందేలా అలెరియా ఏఐ సహాయం చేస్తోందని వెల్లడించారు.

# సత్తా చాటిన బీఆర్ఎస్ సోషల్ మీడియా.. సల్లబడ్డ కాంగ్రెస్ సోషల్ బలగం...!

తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచిపోయిన నేపథ్యంలో.. అటు రాజకీయాల్లోనూ, ఇటు క్షేత్రస్థాయిలోనూ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో.. తెలంగాణ కాంగ్రెస్ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోల్ పెట్టటం.. దానికి అనూహ్యమైన ఫలితాలు రావటం.. నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోల్‌లో రేవంత్ రెడ్డి సర్కార్ పాలనకు అతితక్కువ ఓట్లు పోలవగా.. కేసీఆర్ ప్రభుత్వ పాలనకే గట్టిగా ఓట్లు పడటం జోరుగా చర్చ నడుస్తోంది.

తెలంగాణలో రాజకీయాలు జోరు మీదున్నాయి. రేపో మాపో ఎన్నికలు ఉన్నాయేమో అనేంతగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇక సోషల్ మీడియాలోనైతే అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పోస్టుల మోత మోగిస్తున్నాయి. ప్రభుత్వాన్ని విమర్శించడంలో బీఆర్ఎస్ దూకుడు చూపుతుంటే.. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన తప్పులను ఎత్తి చూపడంలో కాంగ్రెస్ అంతే ముందుంది. అడపాదడపా బీజేపీ కౌంటర్లు వేస్తున్నప్పటికీ.. సోషల్ మీడియా వరకు ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే. అధికార హస్తం పార్టీ సోషల్ మీడియాలో చాలా బలంగా ఉంది. అయితే తాజాగా జరిగిన ఓ పరిణామాన్ని బట్టి చూస్తే.. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ బలం పెంచుకొని సత్తా చాటినట్టుగా కనిపిస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం ఏమాత్రం అప్రమత్తంగా లేదనిపిస్తోంది. ఇంతకూ విషయం ఏంటంటే..

"తెలంగాణలో ప్రజలు ఎలాంటి పాలన కోరుకుంటున్నారు..?" అనే ప్రశ్నతో కాంగ్రెస్ పార్టీ.. జనవరి 29న సాయంత్రం 4 గంటల 11 నిమిషాలకు ఎక్స్‌లో ఓ పోల్ పెట్టింది. ఈ ప్రశ్నకు ఫామ్ హౌస్ పాలన, ప్రజల వద్దకు పాలన.. అనే రెండు ఆప్షన్లు పెట్టింది. ఈ పోల్‌లో ఊహించని ఫలితాలు వచ్చాయి. 24 గంటల్లో పోల్ ముగిసే సమయానికి 92,551 ఓట్లు పోలవగా.. ఫామ్ హౌస్ పాలనకే ఎక్కువ ఓట్లు పడ్డాయి.

ఫామ్ హౌస్ పాలనకు ఏకంగా 67 శాతం ఓట్లు పడగా.. ప్రజల వద్దకు పాలనకు 33 శాతం మంది మాత్రమే మద్దతుగా నిలవటం అందరినీ





**ఈ మాట ఎందుకు అనాల్సి వస్తోందంటే.. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో చూపిన దూకుడు అంతా ఇంతా కాదు. అసలు కాంగ్రెస్‌కు గెలిచే సీనే లేదు అని గులాబీ నాయకత్వం ప్రచారం చేస్తున్న టైంలో.. నాటి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వ పెద్దల తప్పిదాలను జనాలకు చేరువ చేయడమే కాదు.. వాటిని జనం నమ్మేలా చేయడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం సూపర్ సక్సెస్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన పథకాలకు సంబంధించిన ప్రచారం కంటే.. బీఆర్ఎస్ సర్కారుపై ఎక్కుబెట్టిన విమర్శలు, చేసిన ఆరోపణలు, వేసిన సెటైర్లు అద్భుతంగా పేలాయి.**

ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా.. ఈ పోల్ ముగిసే సమయానికి 862 మంది కామెంట్ల రూపంలో తమ అభిప్రాయాలు తెలియజేయగా.. ఈ పోస్టును 1100 మంది రీపోస్ట్ చేశారు. 1400 మంది లైకులు కొట్టారు. అయితే కామెంట్లు పెట్టింది, రీపోస్ట్ చేసింది చాలా వరకు బీఆర్ఎస్ మద్దతుదారులే కావడం ఇక్కడ గమనార్హం.

కామెంట్స్ జత చేసి రీట్వీట్ చేసిన పోస్టులు (కోట్ రీపోస్ట్‌లు) చూస్తే.. ప్రభుత్వానికి మద్దతుగా చేసిన పోస్టు ఒక్కటంటే ఒక్కటి కూడా కనిపించలేదు. దీన్ని బట్టి ప్రజలు ఈ స్థాయిలో ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని జనాలు అనుకోవచ్చు. కానీ ఆ పోస్టులను జాగ్రత్తగా గమనిస్తే.. ఇదంతా చేసింది బీఆర్ఎస్ మద్దతుదారులే. ఈ పోల్ రిజల్ట్ విషయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడంలో.. బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం నూటికి నూరుపాళ్లు విజయవంతమైంది. ఫామ్ హౌస్ పాలనేంటని ఒక్క కామెంటూ రాలేదంటే ఇది గులాబోళ్ల పని అని కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత కవర్ చేసుకునే ప్రయత్నాలు చేయొచ్చు గాక.. గీ పనికి కోట్లు ఖర్చుపెట్టుడు అవసరమా అని ప్రశ్నించొచ్చు గాక.. కానీ తన పోల్‌కు పాజిటివ్ లేదా న్యూట్రల్ రిజల్ట్ వచ్చేలా చూసుకునే విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం ఘోరంగా ఫెయిల్ అయ్యింది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మొదటి కారణం రేవంత్ రెడ్డి అయితే.. రెండోది ఆకర్షణీయమైన హామీలైతే.. మూడో కారణం మాత్రం కచ్చితంగా సోషల్ మీడియా ప్రచారమే అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తమ పార్టీని ప్రమోట్ చేసుకోవటం కంటే ఎక్కువగా.. జనాల్లో బీఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకోవడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం విజయవంతమైంది.

**కేసీఆర్‌ను పోలిన వ్యక్తులతో రకరకాల ప్రకటనలు షూట్ చేపించి జోరుగా ప్రచారం చేసి.. గ్రామాల్లో అంతే జోరుగా తిరిగిన కారు టైర్లలో గాలి తీసేశారు. అంతేకాకుండా.. గులాబీ పార్టీకి మాంచి మైలేజ్ ఇచ్చిన గులాబీ జెండాలే రామక్క పాటను పేరడీ చేసి.. వాళ్ల చేతితో వాళ్ల కంటిని పొడిచినంత పని చేసింది. అయితే.. ఇదంతా సునీల్ కనుగోలు టీం నాయకత్వంలో రెట్టింపు ఉత్సాహంగా పని చేసిన సోషల్ మీడియా టీం కృషే అని చెబుతుంటారు. అలాంటి కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం.. తమ పార్టీ అఫీషియల్ హ్యాండిల్ నుంచి ఎవరి పాలన బాగుందనే కీలకమైన పోల్ పెట్టినప్పుడు.. ఏమాత్రం యాక్టివ్‌గా స్పందించకపోవడం.. విపరీతంగా నెగిటివ్ కామెంట్లు వస్తున్నా.. పోల్ ప్రారంభం నుంచి చివరి వరకూ వ్యతిరేకంగానే ట్రెండ్ కనిపించినప్పటికీ.. రంగంలోకి దిగి డ్యామేజ్ కంట్రోల్‌కు ప్రయత్నించినట్లు కనిపించకపోవ డం సీఎం నుంచి సగటు కాంగ్రెస్ కార్యకర్త వరకు అందర్నీ ఆశ్చర్యపరిచేదే.**

మరోవైపు అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్‌కు తత్వం బోధపడిందనిపిస్తోంది. తాము ఎక్కడ బలహీనంగా ఉన్నామో అర్థం చేసుకొని.. సోషల్ మీడియాపై గట్టిగానే ఫోకస్ పెట్టింది. దీంతో ఏ చిన్న సందు దొరికినా.. అసలు అవకాశం లేకున్నా కల్పించుకొని మరీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వాన్ని నిలదీస్తోంది. గత ఏడాది ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఇంత బేలగా కనిపించడం.. సల్లబడినట్లు ఉండటం ఇదే తొలిసారి. సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి సంధించిన అస్త్రాన్ని తిప్పికొట్టడంలో గులాబీ సోషల్ దళం విజయం సాధించగా.. కాంగ్రెస్ మాత్రం చేజేతులా సెల్ఫ్ గోల్ చేసుకుంది. హామీల అమలు కావచ్చు.. సోషల్ మీడియాలో మళ్లీ దూకుడు చూపే విషయంలోనైనా కావచ్చు.. ప్రత్యర్థిని కాచుకునే విషయంలోనైనా కావచ్చు.. ఇక మీదటైనా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా ఉంటుందేమో చూడాలి. లేదంటే గులాబీ దళం జోరును మరింత పెంచే అవకాశం ఉంది.

# అత్యాధునిక హంగులతో ఉస్మానియా కొత్త భవనం..!

శిథిలావస్థకు చేరిన ఉస్మానియా ఆస్పత్రి కోసం గోషామహల్ పరేడ్ గ్రౌండ్స్‌లో కొత్త భవనం నిర్మించ తలపెట్టింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ మేరకు.. రేపు (జనవరి 31న) ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. కాగా.. ఈ కొత్త ఆస్పత్రి భవనాన్ని సకల సదుపాయాలతోనే కాకుండా అత్యాధునిక హంగులతో నిర్మించేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఎస్టీపీ ప్లాంట్‌తో పాటు హెలీప్యాడ్ లాంటి అత్యాధునిక సదుపాయాలను ప్రభుత్వం డిజైన్ చేస్తోంది.



ఏళ్లనాటి చరిత్ర ఉన్న ఉస్మానియా ఆస్పత్రి భవనం.. శిథిలావస్థకు చేరుకోవటంతో ఈ హాస్పిటల్‌కు కొత్త భవనాన్ని నిర్మించాలని గత కొన్నేళ్లుగా ప్రతిపాదన ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే.. ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనం నిర్మించాలన్న ప్రతిపాదన తెరపైకి రాగా.. అది కాస్తా వాయిదా పడుతూ వచ్చింది. అయితే.. ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవన నిర్మించే విషయంపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు.. రేపు (జనవరి 31న) ఉదయం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. గోషామహల్‌లోని పోలీస్ గ్రౌండ్స్‌లో నిర్మించనున్న కొత్త భవనం డిజైన్ల విషయంలో, ఆస్పత్రిలో ఉండాల్సిన సదుపాయాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. సకల సదుపాయాలతోనే కాదు.. అత్యాధునిక హంగులతో ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనాన్ని నిర్మించేలా కసరత్తు చేస్తోంది.

సుమారు 27 ఎకరాల్లో దాదాపు రూ. 2 వేల కోట్ల అంచనా వ్యయంతో కొత్త ఆస్పత్రి భవనాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్మించనుంది. 30 విభాగాలు, 2 వేల పడకలతో పాటు.. ఫిజియోథెరపీ, డెంటల్, కళాశాలలు, హాస్టల్ వసతులతో ఈ ఆస్పత్రి నిర్మాణం జరగనున్నట్టు తెలుస్తోంది. వీటితో పాటు.. రానున్న టెక్నాలజీ కాలానికి అనుగుణంగా ఆస్పత్రి ప్రాంగణంలో హెలిప్యాడ్ సదుపాయం కూడా ఉండేలా ప్రభుత్వం డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

మరోవైపు.. ఆస్పత్రి నుంచి వచ్చే మురుగు నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఉస్మానియా ఆస్పత్రికి.. పెద్ద ఎత్తున వచ్చే ప్రజలను దృష్టిలో పెట్టుకుని విశాలమైన పార్కింగ్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేసేలా డిజైన్లు సిద్ధం చేస్తున్నారు.

ప్రతి డిపార్ట్‌మెంట్ కోసం స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్‌తో కూడిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డులు, ఐసీయూ వార్డులు అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. కిడ్నీ, లివర్, స్కిన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ల కోసం అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగాన్ని కొత్త భవనంలో అందుబాటులోకి తీసుకురానున్నారు.

రోగుల సౌకర్యార్థం అన్ని రకాల డయాగ్నసిస్ సేవలను ఒకే చోట అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్‌లలో ఓపీ సేవలు అందించాలని.. పేషెంట్ల కోసం విశాలమైన వెయిటింగ్ హాల్స్ నిర్మించేలా డిజైన్లు చేస్తున్నారు. ఆస్పత్రికి కనీసం రోజూ 3 నుంచి 5 వేల మంది రోగులు వచ్చే అవకాశం ఉన్నందున.. అందుకు అనుగుణంగా ఓపీ కౌంటర్ల నిర్మాణం కూడా జరగనుంది. ఓపీ కోసం గంటల తరబడి లైన్‌లో నిలబడే అవసరం లేకుండా కౌంటర్లు నిర్మించనున్నారు.

ఇక.. ఉస్మానియాలో ఆస్పత్రి కొత్త భవనంలో నర్సింగ్, డెంటల్, ఫిజియో థెరపీకి సంబంధించి కళాశాలలు కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలుస్తోంది. సంబంధించి కళాశాలల విద్యార్థుల కోసం ఆస్పత్రి ఆవరణలోనే హాస్టళ్లను కూడా నిర్మించనున్నారు. అంతేకాకుండా.. ఆస్పత్రిలోనే.. 750 సీట్లతో కూడిన భారీ ఆడిటోరియంను కూడా నిర్మించనున్నట్టు తెలుస్తోంది.

## తెలంగాణ స్కూళ్లలో ఏఐ టెక్నాలజీ..

సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ప్రోత్సహించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్న రేవంత్ రెడ్డి.. ఆయా రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా వాడుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే.. పాఠశాల విద్యలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. విద్యార్థులకు పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించాలన్న లక్ష్యంతో.. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఇన్నియేటివ్స్ టూల్స్‌ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ మెరుగుపర్చేందుకు ఏఐని వినియోగించ చాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా.. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ ఫౌండేషన్‌ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం నేడు (జనవరి 30న) సందర్శించింది. విద్యా రంగంలో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల్లో విద్యాపరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉండటం గమనార్హం. ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది. ఏఐ ఆధారిత టూల్స్, ప్లాట్‌ఫామ్స్ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత స్థాయిలో విద్యా ప్రమాణాలు, అభ్యాస పద్ధతులను మరింతగా మెరుగుపర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు.. పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించేందుకు ఉపాధ్యాయులకు డిజిటల్ పద్దతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. ఎక్ స్టెప్ – ఫౌండేషన్‌ను సందర్శించిన రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం.. 2024లో కేరళలో పర్యటించి.. అక్కడి ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించిన విషయం తెలిసిందే.

# లిక్కర్ రేట్లు పెంచేందుకు సర్కార్ సిద్ధం..!?

తెలంగాణలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్ చెప్పేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మద్యం ధరలు పెంచాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నట్టు సమాచారం అందుతోంది. మద్యం ధరల పెంపునకు సంబంధించిన అంశం ఇప్పటికే తెరపైకి రాగా.. ఈ విషయంపై త్రిసభ్య కమిటీని సీఎం రేవంత్ రెడ్డి నియమించారు. అయితే.. త్రిసభ్య కమిటీ సర్కారుకు ఇచ్చిన నివేదిక ప్రకారం.. మద్యం ధరలకు పెంచేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.

తెలంగాణలో మద్యం ప్రియులకు కిక్కు దిగిపోయే వార్త వినిపించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైనట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో లిక్కర్ రేట్లను పెంచే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం అందుతోంది. అది కూడా నెల తర్వాతో లేదా వారం తర్వాతో కాదు.. ఒకటి రెండు రోజుల్లోనే అన్న వార్తలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. అయితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోగా.. ఇప్పటికే మద్యం ధరల పెంపు విషయం పలుమార్లు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. సదరు మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. మద్యం





ధరలు ఇప్పటికైనా పెంచాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం.

ఇప్పటికే.. బీర్ల ధరలు పెంచాలని, పెండింగ్ బిల్లులు కట్టాలంటూ.. యూనైటెడ్ బ్రూవరీస్ కంపెనీ గట్టిగానే డిమాండ్ చేసింది. తెలంగాణకు బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసి.. తమ అసహనాన్ని బహిరంగంగానే వ్యక్తం చేసింది. ఈ మేరకు.. మద్యం ధరల పెంపు అంశంపై రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించింది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై స్పందించి.. మద్యం కంపెనీలపై కాస్త ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ.. మద్యం కంపెనీలతో చర్చలు జరిపి.. వారి డిమాండ్లను సేకరించింది. కంపెనీల డిమాండ్లు, ప్రజల అవసరాలు, ప్రభుత్వ రాబడి లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోవటమే కాకుండా.. ధరలు పెంచితే జనాల నుంచి వచ్చే స్పందనను దృష్టిలో పెట్టుకుని.. సర్కారుతో సమాలోచనలు చేస్తోంది. నాలుగేళ్లుగా ధరలు పెంచకపోవటం.. ఆయా కంపెనీలకు పెండిగ్ బకాయిలు చెల్లించకపోవటం లాంటి అంశాల నేపథ్యంలో.. మద్యం ధరలు పెంచాల్సిన అవసరం ఏర్పడినట్లు సర్కారుకు కమిటీ తెలిపినట్టు సమాచారం.

మరోవైపు.. ధరలు ఏవిధంగా పెంచాలి.. ఎంత పెంచాలి.. అన్న అంశాలపై కూడా కమిటీ నివేదిక కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. కమిటీ ఇచ్చిన సూచనలు, సమర్పించిన నివేదిక నేపథ్యంలో.. మద్యం ప్రియులకు కిక్కుదించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైనట్లు సమాచారం అందుతోంది. మద్యం ధరల పెంపునకు ఎక్సైజ్ శాఖ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

అధికారులు ఇటీవలే.. ఈ అంశంపై చర్చించగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ధరలు పెరిగే అవకాశం ఉనట్టు టాక్ వినిపిస్తోంది. అయితే.. ప్రస్తుతం బయటకు వస్తున్న ట్రేడ్ వర్గాల సమాచారం మేరకు.. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

# కేంద్ర బడ్జెట్‌పైనే రియల్ ఎస్టేట్ ఆశలు..!

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై పలు రంగాలు భారీగా ఆశలు పెట్టుకున్నాయి. ఇందులో ఒకటి రియల్ ఎస్టేట్ రంగం.

పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై పలు రంగాలు భారీగా ఆశలు పెట్టుకున్నాయి. ఇందులో ఒకటి రియల్ ఎస్టేట్ రంగం. వాస్తవంగా బడ్జెట్ అంటే.. అన్ని వర్గాలు తమకు ఏదైనా శుభవార్త చెబుతారేమోనని ఆశపడుతుంటాయి.

ఈ సారి ప్రభుత్వం, బడ్జెట్ వైపు రియల్ ఎస్టేట్ రంగం సైతం భారీగానే ఆశలు పెట్టుకున్నది. గత ఏడాది రియల్ ఎస్టేట్ రంగం తీవ్రమైన గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నది.

ఈ క్రమంలో బడ్జెట్‌లో ఏమైనా ఊరట కలుగుతుందేమోనని రియల్ ఎస్టేట్ వర్గాలు ఆశిస్తున్నాయి. ప్రస్తుతం గృహ రుణాల వడ్డీ రేట్లు పెరగడంతో పాటు ఇండ్లు కొనుగోలు చేస్తే వర్తించే పన్ను మినహాయింపులు పరిమితంగానే ఉన్నాయి. భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో వేతన జీవుల ఆదాయం ఎక్కువగా ఇంటి అవసరాలకే సరిపోతుంది. దాంతో సొంతింటి కల చివరకు.. కలగానే మిగిలిపోతున్నది. రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ ఉంటేనే.. మిగతా రంగాల వ్యాపారాల్లోనూ పెరుగుదల ఉంటుందని.. లేదంటే తగ్గిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో తమకు ప్రయోజనాలు కల్పిస్తుందని గృహనిర్మాణదారులతో పాటు కొనుగోలుదారులు ఆశిస్తున్నారు. సిమెంట్, స్టీల్, ఐరన్‌తో పాటు నిర్మాణానికి అవసరమయ్యే సామగ్రికి సంబంధించిన జీఎస్టీని తగ్గించడంతో పాటు గ్రీన్ బిల్డింగ్స్‌కు ప్రోత్సాహకాలు అందించాలని కోరుకుంటున్నారు. ఇక గృహ కొనుగోలుదారులు మాత్రం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 24 కింద వడ్డీరేట్లపై ఇన్‌కం ట్యాక్స్ పన్నులో మినహాయింపు పరిధిని రూ.5లక్షలకు పెంచాలని ఆశిస్తున్నారు. ప్రస్తుతం గృహ రుణ వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితి రూ.2 లక్షలుగా ఉన్నది.




నిర్మాణ సామగ్రిపై జీఎస్టీ తగ్గింపుతో పాటు వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.5లక్షలకు పరిమితి పెంచితే రియల్ ఎస్టేట్ రంగం భారీగా వృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గృహ రుణ వడ్డీ రేట్లపై ఆదాయపు పన్ను రూ.2లక్షలు బాగా తక్కువ అని పేర్కొంటున్నారు. పన్ను మినహాయింపును పరిమితి రూ.5లక్షలకు పెంచితే ఇండ్లను కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తారని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. దాంతో రియల్ ఎస్టేట్ పుంజుకోవడంతో పాటు ఆదాయపు పన్ను రూపంలోనూ ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. మరి ఈ సారి బడ్జెట్‌లో ఏమైనా నిర్మాణ రంగానికి కేంద్రం ఊరట కల్పిస్తుందా? లేదా? వేచి చూడాల్సిందే.


# వరుస పతనాలకు బ్రేక్

దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్ పడింది. బ్యాంకింగ్, వడ్డీరేటుకు సంబంధించిన రంగాల షేర్లకు లభించిన మద్దతుతో సూచీలు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. ఆర్థిక వ్యవస్థలోకి భారీగా నిధులను చొప్పించడానికి రిజర్వ్‌బ్యాంక్ సిద్ధమవుతున్నట్లు వచ్చిన వార్తలు మదుపరులను కొనుగోళ్లవైపు నడిపించాయి.

వరుస పతనాలకు బ్రేక్

సెన్సెక్స్ 535, నిఫ్టీ 128 పాయింట్ల లాభం

ముంబై, జనవరి 28 : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనాలకు బ్రేక్ పడింది. బ్యాంకింగ్, వడ్డీరేటుకు సంబంధించిన రంగాల షేర్లకు లభించిన మద్దతుతో సూచీలు తిరిగి లాభాల్లోకి రాగలిగాయి. ఆర్థిక వ్యవస్థలోకి భారీగా నిధులను చొప్పించడానికి రిజర్వ్‌బ్యాంక్ సిద్ధమవుతున్నట్లు వచ్చిన వార్తలు మదుపరులను కొనుగోళ్లవైపు నడిపించాయి. దీంతో ఇంట్రాడే వెయ్యి పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివర్లో ఈ భారీ లాభాలను నిలుపుకోలేకపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 535.24 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ 75,901.41 వద్ద ముగియగా, 128.10 పాయింట్లు అందుకొని నిఫ్టీ 22,957.25 వద్ద స్థిరపడింది.



గడిచిన రెండు రోజులుగా భారీగా పతనమైన సూచీలకు రిలీఫ్ ర్యాలీ దొరికిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటర్స్, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా, జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతి, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్‌ఫార్మా, లార్సెన్ అండ్ టుబ్రో, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, నెస్లె, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే బ్యాంకింగ్ సూచీ అత్యధికంగా 1.49 శాతం లాభపడగా, ఆర్థిక సేవలు 1.45 శాతం, రియల్టీ 1.27 శాతం, ఆటో 1.16 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు, హెల్త్‌కేర్, ఇండస్ట్రీయల్స్, యుటిలిటీ, క్యాపిటల్ గూడ్స్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ, ఐటీ, ఐటీ రంగ షేర్లు పతనం చెందాయి.

# పన్ను ఊరట దక్కేనా?



వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం (ఫిబ్రవరి 1) బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీంతో ఆదాయ పన్ను (ఐటీ) విధానానికి సంబంధించి ట్యాక్స్‌పేయర్స్, సగటు వేతన జీవులు భారీ ఆశల్నే పెట్టుకున్నారు.

### అటు పాతది.. ఇటు కొత్తది

రాబోయే బడ్జెట్‌లో ఆదాయ పన్ను విధానాల్లో ట్యాక్స్‌పేయర్స్ కోరుకుంటున్న మార్పులివే

న్యూఢిల్లీ, జనవరి 28: వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం (ఫిబ్రవరి 1) బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీంతో ఆదాయ పన్ను (ఐటీ) విధానానికి సంబంధించి ట్యాక్స్‌పేయర్స్, సగటు వేతన జీవులు భారీ ఆశల్నే పెట్టుకున్నారు. పాత, కొత్త ఆదాయ పన్ను విధానాలను అనుసరించేవారు మాకివి కావాలన్న డిమాండ్లను వ్యక్తం చేస్తున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ క్షీణత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, తగ్గుతున్న వృద్ధిరేటు అవకాశాలు, అధిక వడ్డీరేట్లు, నిరాశపరుస్తున్న ఉత్పత్తి, మందగించిన వినిమయ సామర్థ్యం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల ప్రభావం వంటివి ఇప్పుడు మోదీ సర్కారుకు సవాల్‌గా మారాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్ ఎవరి అంచనాల్ని, మరెవరి ఆశల్ని ఎంతవరకు నెరవేరుస్తుందన్నది మిక్కిలి ప్రాధాన్యతగా నిలుస్తున్నది.

పన్ను కోతలు, మినహాయింపులు లేకుండా సరళతరంగా రూపొందించినదే కొత్త పన్ను విధానం. 2020 బడ్జెట్‌లో దీన్ని మోదీ సర్కారు పరిచయం చేసింది. వార్షిక ఆదాయ పరిమితులు, దానికి తగ్గట్టు పన్ను శ్లాబులే ఇందులో ఉంటాయి. ఇక పాత పన్ను విధానంలో రకరకాల సెక్షన్ల కింద వివిధ పెట్టుబడులు, పొదుపు, ఆదాయ-వ్యయాలపై పన్ను కోతలు, మినహాయింపులు వర్తిస్తాయి. ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల ప్రకారం ప్రస్తుతం దేశంలోని 72 శాతం మంది ట్యాక్స్‌పేయర్స్.. కొత్త ఆదాయ పన్ను విధానాన్నే అనుసరిస్తున్నారు. 28 శాతం మంది పాత ఆదాయ పన్నును ఎంచుకొంటున్నారు. వీరిని కూడా కొత్త ఆదాయ పన్ను విధానంలోకే తేవాలని గత కొన్నేండ్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదు. కొత్త పన్ను విధానానికే మెరుగులు దిద్దుతూ వస్తున్నది. మరి ఈసారైనా ఈ రెండు విధానాల్లో మార్పులు కావాలని కోరుతున్న ట్యాక్స్‌పేయర్స్ ఆశలు ఫలిస్తాయా? లేక ఎప్పట్లాగే కొత్త పన్ను విధానానికి సంబంధించి వచ్చే డిమాండ్లపైనే దృష్టి సారిస్తారా? అన్నది వేచిచూడాల్సిందే.

### బడ్జెట్‌లో ట్యాక్స్ పేయర్స్ డిమాండ్లు..

### పాత పన్ను విధానంలో..

పన్ను మినహాయింపు: కనీస పన్ను మినహాయింపు పరిమితిని రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలి.

స్టాండర్డ్ డిడక్షన్: కొత్త పన్ను విధానంలో ఉన్నట్టుగానే స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000కు పెంచాలి.

గృహ రుణం: సెక్షన్ 24 కింద గృహ రుణం ఈఎంఐలో వడ్డీకి సంబంధించి ప్రస్తుతం ఏటా రూ.2 లక్షలుగా ఉన్న పన్ను మినహాయింపు పరిమితిని రూ.3 లక్షలకు పెంచాలి.

సెక్షన్ 80సీ, డీ: సెక్షన్ 80సీ కింద వర్తిస్తున్న గరిష్ఠ పన్ను మినహాయింపు పరిమితిని ఏటా రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచాలి. 80డీ కిందనున్న పన్ను ప్రయోజనాలను రూ.25వేల నుంచి రూ.40వేలకు పెంచాలి. సీనియర్ సిటిజన్లకైతే ఇప్పుడున్న రూ.50వేలు కాకుండా రూ.75వేలుగా నిర్ణయించాలి.

### కొత్త పన్ను విధానంలో..

పన్ను రేట్లు: వార్షిక ఆదాయం రూ.12-15 లక్షల మధ్య ఉంటే పన్ను రేటును 20 శాతం నుంచి 15 శాతానికి తగ్గించాలి. రూ.15-20 లక్షల మధ్య ఉన్నైట్లైతే ఇప్పుడున్న 30 శాతం నుంచి 20 శాతానికి తీసుకురావాలి. రూ.20 లక్షలపైన వార్షిక ఆదాయం ఉన్నవారికి 30 శాతం విధించాలి. దీనివల్ల మధ్యతరగతి, ముఖ్యంగా వేతన జీవులకు ఊరట లభిస్తుంది. అలాగే ఆర్థికాభివృద్ధికి కీలకమైన వినిమయ శక్తి పుంజుకుంటుందని చెప్తున్నారు.

> సెక్షన్ 80సీ, డీ: సెక్షన్ 80సీ కింద వర్తిస్తున్న గరిష్ఠ పన్ను మినహాయింపు పరిమితిని ఏటా రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షలకు పెంచాలి. 80డీ కిందనున్న పన్ను ప్రయోజనాలను రూ.25వేల నుంచి రూ.40వేలకు పెంచాలి. సీనియర్ సిటిజన్లకైతే ఇప్పుడున్న రూ.50వేలు కాకుండా రూ.75వేలుగా నిర్ణయించాలి.

### స్టాండర్డ్ డిడక్షన్: రూ.75వేల నుంచి లక్ష రూపాయలకు పెంచాలి.

ఎన్‌పీఎస్: నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్)కు వెళ్లే ఉద్యోగుల విరాళాలకు సెక్షన్ 80సీసీడీ(1బీ) కిందనున్న రూ.50వేల పన్ను మినహాయింపును వర్తింపజేయాలని కొత్త పన్ను విధానంలోని ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు. అప్పుడే రిటైర్మెంట్ నిధిని పెంపొందించుకోవడం, ఆర్థిక భద్రత మెరుగుపడటం, ప్రావిడెంట్ ఫండ్‌కే కాకుండా ఎన్‌పీఎస్‌కూ ఆదరణ పెరగడం జరుగుతుందని మెజారిటీ పన్ను చెల్లింపుదారులు భావిస్తున్నారు. ప్రస్తుతం పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీసీడీ (1) కింద ఏటా రూ.1.5 లక్షలదాకా పన్ను మినహాయింపు ఉన్నది. అయితే సెక్షన్ 80సీసీడీ (1బీ) కింద ఎన్‌పీఎస్‌కు చెల్లించే మొత్తాలకు సంబంధించి అదనంగా మరో రూ.50,000 వరకు పన్ను మినహాయింపును కోరవచ్చు. దీంతో ఈసారి బడ్జెట్‌లో ఈ సదుపాయం కొత్త పన్ను విధానం ఎంచుకొన్న ట్యాక్స్‌పేయర్స్‌కూ కల్పించాలన్న డిమాండ్లు వస్తున్నాయి.

# నడవడం మర్చిపోయా.. విశ్రాంతి కూడా తీసుకోలేకపోతున్నా..



గత ఏడు నెలలుగా అక్కడే ఉంటున్న సునీతా విలియమ్స్ తాజాగా అంతరిక్షం నుంచే విద్యార్థులతో మాట్లాడారు. ఈక్రమంలోనే ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తాను చాలా కాలంగా అంతరిక్షంలో ఉండడంతో నడవడం మర్చిపోయినట్లు వివరించారు. అసలు తాను గతంలో ఎలా నడిచేవారో గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు స్పష్టం చేశారు. చాలా కాలంగా తాను నడవడం, కూర్చోవడం చేయడం లేదని చెప్పారు. కనీసం పడుకుని కూడా విశ్రాంతి తీసుకోలేకపోతున్నట్లు వివరించారు.

జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండడంతో నేలపై నడిచిన అనుభవాన్ని పూర్తిగా మర్చిపోయినట్లు వెల్లడించారు. నెల రోజుల్లోనే తిరిగి వస్తామనే ఉద్దేశంతోనే తాము వెళ్లినప్పటికీ.. ఇన్ని నెలలుగా అక్కడే చిక్కుకుపోవడం షాకింగ్‌గా ఉందని పేర్కొన్నారు.

ముచ్చటగా మూడో సారి రోదసిలోకి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఆమె తిరిగి ఎప్పుడు ఇక్కడకి వస్తారనే దానిపై ఇంకా క్లారిటీ లేదు. అయితే తాజాగా ఆమె తన అనుభవాలను పంచుకున్నారు. అంతరిక్షంలోనే 7 నెలలుగా ఉండడంతో తాను నడవడం మర్చిపోయానని చెప్పారు. అలాగే పడుకొని విశ్రాంతి కూడా తీసుకోలేకపోతున్నాని స్పష్టం చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

> గత 7 నెలలుగా తాను అక్కడే ఉండడం వల్ల నడవడం కూడా మర్చిపోయాయని చెప్పారు. ప్రస్తుతం తాను ఎలా నడిచేదాన్ని గుర్తు తెచ్చుకుంటున్నట్లు వివరించారు. అలాగే జీరో గ్రావిటీ వద్ద పడుకొని విశ్రాంతి కూడా తీసుకోలేకపోతున్నట్లు స్పష్టం చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.
>
> 2024 జూన్ 6వ తేదీన.. ఎనిమిది రోజుల మిషన్‌లో భాగంగా సునీతా విలియమ్స్, బుచ్‌విల్ మోర్‌లు రోదసిలోకి వెళ్లారు. బోయింగ్ స్టార్ లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన వీరు జూన్ 14వ తేదీనే తిరిగి రావాల్సి ఉంది.

అయితే ఇలాగే మరింత ఎక్కువ కాలం వ్యోమగాములు అక్కడే ఉండాల్సి వస్తే మానసిక సమస్యలతో పాటు శారీరకంగానూ అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా జీరో గ్రావిటీ వద్ద ఉండడం వల్ల నడవడం, కూర్చోవడం వంటివేమీ చేయలేకపోవడంతో కండరాల క్షీణత బారిన పడతారని, ఎముకల పటిష్టత తగ్గి, పోషకాలలేమితో అనేక సమస్యలు ఎదుర్కుంటారని వివరిస్తున్నారు. తాజాగా వీరిద్దరినీ తిరిగి భూమ్మీదకు తీసుకు రావాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎలాన్ మస్క్‌ను కోరారు. ఈ విషయాన్ని నేరుగా మస్కే ఎక్స్ వేదికగా వెల్లడించారు. బైడెన్ ప్రభుత్వం వ్యోమగాములను భూమ్మీదకు తీసుకు వచ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇది చాలా దారుణం అన్నారు. అయితే నాసా క్రూ-7 ద్వారా వారిని త్వరలోనే తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చూడాలి మరి వీరు ఎప్పుడు తిరిగి భూమ్మీదకు రాబోతున్నారనేది.

ముచ్చటగా మూడోసారి అంతరిక్షంలోకి వెళ్లి పలు సాంకేతిక కారణాల వల్ల అక్కడే చిక్కుకుపోయిన వ్యోమగామి సునీతా విలియమ్స్ షాకింగ్ కామెంట్లు చేశారు. గత 7 నెలలుగా తాను అక్కడే ఉండడం వల్ల నడవడం కూడా మర్చిపోయాయని చెప్పారు. ప్రస్తుతం తాను ఎలా నడిచేదాన్ని గుర్తు తెచ్చుకుంటున్నట్లు వివరించారు. అలాగే జీరో గ్రావిటీ వద్ద పడుకొని విశ్రాంతి కూడా తీసుకోలేకపోతున్నట్లు స్పష్టం చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

2024 జూన్ 6వ తేదీన.. ఎనిమిది రోజుల మిషన్‌లో భాగంగా సునీతా విలియమ్స్, బుచ్‌విల్ మోర్‌లు రోదసిలోకి వెళ్లారు. బోయింగ్ స్టార్ లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన వీరు జూన్ 14వ తేదీనే తిరిగి రావాల్సి ఉంది. కానీ వారు వెళ్లిన వ్యోమనౌకలో హీలియం లీకేజీ కాగా.. పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. అయితే వాటిని పరిష్కరించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా అవి సఫలం కావడం లేదు. ఈక్రమంలోనే వారు గత ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

# మహా కుంభమేళాలో తొక్కిసలాట వేళ..

కోట్లాది మంది హాజరైన ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో ఈ తెల్లవారుజామున జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదంగా మారింది. పలువురు భక్తులు ప్రాణాలు కోల్పోగా.. చాలా మందికి గాయాలు అయినట్లు అధికారుల ద్వారా తెలుస్తోంది. అయితే గతంలోనూ కుంభమేళా సమయంలో తొక్కిసలాట ఘటనలు జరిగాయి. కుంభమేళా మాత్రమే కాకుండా.. పలు ఆధ్యాత్మిక సమ్మేళనాల్లోనూ ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకున్నాయి.

మహా కుంభమేళాలో మౌనీ అమావాస్య సందర్భంగా ఇవాళ భారీగా భక్తులు తరలివచ్చారు. నిత్యం కోటి మంది భక్తులు పుణ్యస్నానాలు చేస్తుండగా.. ఇవాళ ఒక్కరోజే 12 కోట్లకు పైగా భక్తులు వచ్చినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం, స్థానిక అధికారులు తీసుకున్న చర్యలు సరిపోలేదు. అయితే గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు చేసేందుకు భారీగా భక్తులు ఎగబడటంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇందులో పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. చాలా మందికి గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ఈ ఘటన గురించి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో చర్చిస్తున్నట్లు తెలిపారు.



### 1954 కుంభమేళా

ప్రస్తుతం 144 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభమేళా జరుగుతోంది. అయితే ఇంతకుముందు కుంభమేళాలో కూడా ఇలాంటి తొక్కిసలాట ఘటనలు చోటు చేసుకున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటి కుంభమేళా 1954లో నిర్వహించారు. ఆ ఏడాది ఫిబ్రవరి 3వ తేదీన తొక్కిసలాట చోటుచేసుకోగా.. దేశ చరిత్రలో జరిగిన పెను విషాదాల్లో అది ఒకటిగా నిలిచింది. ఆ దుర్ఘటనలో 800 మంది ప్రాణాలు కోల్పోగా.. 2వేల మంది గాయాలపాలయ్యారు. అప్పుడు కూడా సరిగ్గా మౌని అమావాస్య నాడే చోటుచేసుకోవడం గమనార్హం. అప్పుడు మహా కుంభమేళాలో ఒక ఏనుగు అదుపుతప్పి భక్తులపైకి దూసుకురావడంతో తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

## గత కొన్నేళ్లలో దేశంలో జరిగిన దుర్ఘటనలు ఇవే..!



### 1986 కుంభమేళా తొక్కిసలాట

1986 ఏప్రిల్ 14వ తేదీన కుంభమేళా సందర్భంగా అప్పటి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీర్‌బహదూర్ సింగ్‌తోపాటు ఆయన పలు రాష్ట్రాల సీఎంలు, ఎంపీలను తీసుకొని హరిద్వార్‌లో పుణ్యస్నానాలకు వెళ్లారు. వీఐపీలు ఎక్కువగా రావడంతో భక్తుల రద్దీని నియంత్రించడంలో పోలీసులు, భద్రతా సిబ్బంది అడ్డుకోలేకపోయారు. ఆ రోజున జరిగిన తొక్కిసలాటలో 200 మంది ప్రాణాలు కోల్పోయారు.

### 2003 కుంభమేళా తొక్కిసలాట

2003 కుంభమేళా సమయంలోనూ తొక్కిసలాట చోటు చేసుకుంది. మహారాష్ట్రలోని నాసిక్‌లోని గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు భారీగా భక్తులు తరలివెళ్లారు. దీంతో ఆ సందర్భంగా జరిగిన తొక్కి సలాటలో 39 మంది భక్తులు మృతి చెందారు.

### 2013 కుంభమేళా తొక్కిసలాట

2013లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలహాబాద్(ప్రయాగ్‌రాజ్)లో జరిగిన కుంభమేళాలో కూడా ఇలాంటి దుర్ఘటనే జరిగింది. ఆ ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన చోటుచేసుకున్న ఆ తొక్కిసలాటలో 42 మంది భక్తులు మరణించారు. కుంభమేళాలో ఏర్పాటు చేసిన ఒక ఫుట్ బ్రిడ్జ్ కూలిపోవడమే తొక్కిసలాటకు కారణం అని అప్పట్లో వార్తలు వచ్చాయి.

### మహారాష్ట్ర తొక్కిసలాట

2005 జనవరిలో మహారాష్ట్రలోని మంధరదేవి ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుని.. ఏకంగా 265 మంది మృతి చెందారు. మంధర దేవి ఆలయానికి భారీగా భక్తులు తరలిరాగా.. అప్పుడు ఆ ఆలయానికి వెళ్లే మెట్లు జారుడుగా ఉండేవి. దీంతో ఒక్కసారిగా జనం ఒకరిపైకి మరొకరు పడటంతో తొక్కిసలాట చోటు చేసుకుంది.

### హిమాచల్ ప్రదేశ్ తొక్కిసలాట

హిమాచల్‌ప్రదేశ్‌లోని నయనాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 145 మంది దుర్మరణం పాలయ్యారు. 2008 ఆగస్టులో జరిగిన ఈ ఘటనకు కారణం.. అక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయని పుకార్లు రావడంతో భక్తులు పరుగులు తీశారు. ఫలితంగా తోపులాట, తొక్కిసలాట చోటు చేసుకున్నాయి.

### చాముండేశ్వరీదేవి ఆలయంలో తొక్కిసలాట

రాజస్థాన్‌లోని చాముండేశ్వరీ దేవి ఆలయంలో 2008లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనలో 224 మంది మృతి చెందారు. సెప్టెంబర్ 30వ తేదీన జరిగిన ఆ ఘటనలో మరో 420 మందికి పైగా గాయాల పాలయ్యారు. బాంబు పేలిందనే భయంతో భక్తులంతా ఒక్కసారిగా పరుగులు తీయడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని అప్పట్లో కథనాలు వెలువడ్డాయి.

### రత్నఘడ్ మందిరంలో తొక్కిసలాట

మధ్యప్రదేశలోని రత్నఘడ్ మందిరంలో 2013 అక్టోబర్ 13వ తేదీన నవరాత్రి సందర్భంగా తొక్కిసలాట జరిగింది. దాదాపు 1.50 లక్షల మంది భక్తులు రాగా.. అక్కడ ఉన్న ఒక బ్రిడ్జి కూలిపోయే పరిస్థితికి వచ్చిందని పుకార్లు వచ్చాయి. దీంతో అక్కడికి వచ్చిన భక్తులు ఒక్కసారిగా పరుగులు తీయడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆ ఘటనలో ఏకంగా 115 మంది ప్రాణాలు విడిచారు.


### భోలేబాబా సత్సంగ్ తొక్కిసలాట



2024లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోలేబాబా సత్సంగ్‌లో జరిగిన తొక్కిసలాట తీవ్ర విషాదాన్ని నింపింది. ఫుల్‌రాయ్ అనే గ్రామంలో ఏర్పాటు చేసిన సత్సంగ్‌కు భారీగా భక్తులు తరలిరావడంతో 121 మంది మృతి చెందారు. భోలేబాబా పాదాల వద్ద ఉన్న మట్టిని తీసుకునేందుకు భక్తులు ఎగబడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు పేర్కొన్నారు.

# భోజనం తర్వాత ఆసనాలు







ఈ రోజుల్లో జీర్ణ సమస్యల కారణంగా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. భోజనం తర్వాత కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఉద్యోగాల్లో ఒత్తిడి పెరగడం, చెడు ఆహార అలవాట్లు, లైఫ్‌స్టైల్ మార్పులు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాల వల్ల చాలామంది జీర్ణ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. చిన్నవయస్సులో ఉన్నవారు కూడా.. తిన్న ఆహారం సరిగ్గా అరిగించుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. జీర్ణవ్యవస్థను గాడిలో పెట్టుకోవడానికి, జీర్ణక్రియ సక్రమంగా జరగడానికి.. కొన్ని యోగాసనాలు సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. భోజనం చేసిన తర్వాత.. కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే జీర్ణక్రియ సక్రమంగా జరగడమేకాదు, బరువు కూడా కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేయండి.

వజ్రాసనం.. తిన్న ఆహారం సరిగా జీర్ణంకాక కడుపుబ్బరం, తేన్పులతో బాధపడుతున్నారా? అయితే వజ్రాసనం వేయటం సాధన చేయండి. ఇది మలద్వారం, జననాంగాలకు మధ్య ఉండే వజ్రనాడిని ప్రభావితం చేస్తుంది. వజ్రాసనం వేయడానికి ముందుగా రెండు కాళ్లను తిన్నగా చాచి కూర్చోవాలి. ఒకదాని తర్వాత మరో కాలును మోకాళ్ల దగ్గర వంచుతూ వెనక్కి తీసుకురావాలి. పాదాలను పిరుదుల కిందికి తీసుకురావాలి. మడమలు ఎడంగా ఉంచుతూ.. బొటనవేళ్లు తాకేలా చూసుకోవాలి. అరచేతులను మోకాళ్ల మీద ఆనించి ఉంచాలి. శరీర బరువు పిరుదుల మీద సమానంగా పడేలా చూసుకోవాలి.

తల, వెన్నెముక నిటారుగా ఉంచాలి. కళ్లు మూసుకొని నిదానంగా శ్వాసను తీసుకోవాలి. కొద్దిసేపు అలాగే ఉండి తిరిగి మామూలు స్థితికి చేరుకోవాలి. వజ్రాసనం వేసేటప్పుడు ధ్యాసను శ్వాస మీద కేంద్రీకరించాలి.

ఊర్ధ్వ ప్రసారిత పదాసనం.. ఈ రివర్స్ భంగిమ.. మీ జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి అద్భుతమైన మార్గం. రక్త ప్రవాహాన్ని రివర్స్ చేయడం ద్వారా.. మీ పేగుల నుంచి వ్యర్థాలు, వాయువులు తరలించడానికి గురుత్వాకర్షణ సహాయపడుతుంది. ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం వంటి జీర్ణక్రియ సమస్యలు తగ్గుతాయి. ఊర్ధ్వ ప్రసారిత పదాసనం వేయడానికి.. మీరు గోడకు దగ్గరగా నేల మీద వెలకిలా పడుకోండి. ఆ తర్వాత గోడకు కాళ్లను ఆనించి ఉంచండి. మీ చేతులను చాపి విశ్రాంతి తీసుకోండి. సాధారణంగా శ్వాస తీసుకుంటూ.. 5 నుంచి 10 నిమిషాల వరకు ఈ ఆసనంలో ఉండండి.?

సుప్త బద్ధకోణాసనం.. ఈ సున్నితమైన భంగిమ ఉదర అవయవాలను ప్రేరేపిస్తుంది, ఆరోగ్యకరమైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ఇది పొత్తికడుపు, పొత్తికడుపులో ఉద్రిక్తతను కూడా విడుదల చేస్తుంది. ఈ ఆసనం వేయడానికి ముందుగా వెలకిలా పడుకుని.. మీ అరికాళ్లను దగ్గరకు తీసుకురండి.

మీ మోకాళ్లను బయటకు విస్తరించండి. చేతులను పొట్టపై ఉంచి. 5 నుంచి 10 నిమిషాల పాటు ఈ స్థితిలో ఉండండి.

గోముఖాసనం... ఈ ఆసనం రోజూ ప్రాక్టిస్ చేస్తే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ ఆసనం.. పొత్తికడుపు కండరాలను విస్తరించి, వాటి పనితీరును మెరుగుపరుస్తుంది, కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ఈ ఆసనం వేయడానికి.. ముందుగా కాళ్లను నేలకి సమాంతరంగా చాచి కూర్చోవాలి. తర్వాత కుడి మడమను ఎడమ కాలి తుంటిభాగం తగిలేలా, ఎడమ మడమను కుడికాలి తుంటిభాగానికి దగ్గరగా తీసుకురావాలి.

రెండు మోకాళ్లు ఒకదానిపై ఒకటి వచ్చేలా చూసుకోవాలి. ఒత్తిడి లేకుండా కాళ్లను సర్దుబాటు చేసుకుంటూ వెన్నెముక నిటారుగా ఉంచాలి. శ్వాస మామూలుగా తీసుకుంటూ.. రెండు చేతులను వీపు వెనక్కి పెట్టి రెండు చేతుల వేళ్లనూ లాక్ చేయాలి.

తల, వెన్నెముక నిదానంగా ఉండేటట్లు సరిచేసుకోవాలి. ఈ ఆసనంలో నిమిషం పాటు ఉండాలి.

# బాదం ఎక్కువగా తింటున్నారా..?




డ్రైఫ్రూట్స్‌లో బాదం గురించి స్పెషల్‌గా చెప్పనవసరం లేదు. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, ఒమేగా-3, 6 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.

బాదంలోని విటమిన్ ఇ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. చర్మంలోని కొల్లాజెన్‌ను రక్షించి చర్మం ఎక్కువ కాలంపాటు యవ్వనంగా ఉండేలా చేస్తుంది. వీటిని రోజూ తింటే.. క్యాన్సర్, అల్జీమర్స్ లాంటి భయానక వ్యాధులనూ నిరోధిస్తుంది. బ్లడ్ షుగర్ స్థాయిని నియంత్రిస్తుంది. అయితే, చాలామంది బాదం ఆరోగ్యానికి మంచిదనే ఉద్దేశంతో అతిగా తింటుంటారు. బాదం లిమిట్‌కు మించి తింటే.. అనేక దుష్ప్రబావాలు ఎదురవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

జీర్ణ సమస్యలు ఎదురవుతాయ్.. బాదం పప్పులు అతిగా తింటే.. కడుబు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయి. బాదంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. శరీరం ఫైబర్ ఎక్కువగా తీసుకోలేదు. మీ ఫైబర్ ఎక్కువగా తీసుకుంటుంటే.. నీళ్లు ఎక్కువగా తాగేలా చూసుకోండి. అయితే, బాదం అతిగా తినడం కూడా నివారించండి.

విటమిన్ ఇ మితిమీరిపోతుంది..

100 గ్రాముల బాదంపప్పులో మీరు బాదం అతిగా తీసుకుంటుంటే.. మీ శరీరానికి ఎంత విటమిన్ ఇ అందుతుందో అర్థం చేసుకోండి. శరీరంలో విటమిన్ ఇ స్థాయిలు ఎక్కువైతే.. అతిసారం, బలహీనత, అస్పష్టమైన దృష్టి వంటి సమస్యలు ఎదురవుతాయి.

బరువు పెరుగుతారు.. బాదంపప్పులో ఫ్యాట్ కంటెంట్, క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. సుమారు 100 గ్రాముల బాదంపప్పు మీకు 50 గ్రాముల కొవ్వును అందిస్తుంది, అయితే ఇందులో ఎక్కువ భాగం మోనోశాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి గుండెకు ఆరోగ్యకరం. కానీ మీకు శారీరక శ్రమ తక్కువగా ఉంటే.. శరీర కొవ్వు పేరుకుపోతుంది.

కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది..

బాదం అతిగా తీసుకుంటే.. కిడ్నీలో రాళ్ల ముప్పు పెరుగుతుంది. శరీరంలో కాల్షియం ఆక్సలేట్‌లు ఎక్కువగా ఉండి, స్రవించనప్పుడు కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. బాదంపప్పులో ఆక్సలేట్‌లు పుష్కలంగా ఉంటాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు, మీ కుటుంబ సభ్యుల్లో కిడ్నీ స్టోన్స్ సమస్య ఉంటే.. బాదం మితంగా తీసుకుంటేనే మంచిది.

అలెర్జీలు ఇబ్బంది పెడతాయ్.. బాదం గింజలను మితంగా తినడం వల్ల మీకు ఎలాంటి హాని ఉండదు. కానీ వీటిని ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఎలర్జీ కారణంగా దద్దుర్లు, చర్మ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి, మీరు బాదం గింజలను తీసుకున్న తర్వాత అలెర్జీలను గుర్తిస్తే డాక్టర్‌ను కలవడం మేలు.

వ్యర్థాలు పేరుకుంటాయి.. బాదం పప్పులు అతిగా తింటే.. మీ శరీరంలో విష పదార్థాలు పేరుకునే ప్రమాదం ఉంది. ఈ నట్స్‌లో హైడ్రోసియానిక్ యాసిడ్ ఉంటుంది. ఇది అతిగా తీసుకుంటే.. శ్వాస సమస్య, నరాల విచ్ఛిన్నం, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయి. గర్భిణులకు మరింత హానిచేస్తుంది.

# ఈ సమస్యలు ఉన్న వ్యక్తులు.. కాఫీ తాగొద్దు..!

కప్పు కాఫీ తాగనిదే చాలామందికి రోజు స్టార్ట్ కాదు. పని ఒత్తిడి తగ్గించుకోవడానికి..బద్ధకాన్ని వదిలించుకోవడానికి..తలనొప్పి నుంచి ఉపశమనం పొందడానికి.. రియాక్టివేట్ అవ్వడానికి కాఫీ తాగుతుంటారు. కాఫీ మితంగా తీసుకుంటే.. టైప్ 2 డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని, డిప్రెషన్, ఒత్తిడి కంట్రోల్ చేయడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు బరువు తగ్గడానికి తోడ్పడుతుందని అంటున్నారు.



అయితే, కాఫీ ప్రతి ఒక్కరూ తాగకూడదని నిపుణులు అంటున్నారు.

నిద్రలేమితో బాధపడే వ్యక్తులు.. నిద్రలేమి సమస్యతో బాధపడే వ్యక్తులు.. కాఫీని పూర్తిగా దూరం పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. కాఫీలో అధికంగా ఉండే కెఫిన్ మీ నిద్ర చక్రానికి భంగం కలిగిస్తుంది. కెఫిన్ మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతుంది, తక్కువ నిద్రపోయినా మీరు సంతృప్తిగా ఫీల్ అవుతుంటారు. ఇది మీరు పొందే లోతైన, స్లో-వేవ్ స్లీప్ మొత్తాన్ని కూడా తగ్గిస్తుంది, ఇది మరుసటి రోజు రిఫ్రెష్‌గా ఉండటానికి కీలకమైన దశ. మన మేల్కొనే సమయంలో మెదడులో ఉత్పత్తి అయ్యే నిద్రను ప్రోత్సహించే రసాయనమైన అడెనోసిన్ గ్రాహకాలను నిరోధించి.. కెఫిన్ మెదడును ప్రభావితం చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు.. కాఫీ తాగితే, వారి సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉంది.

జీవక్రియ తక్కువగా ఉన్నవారు.. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కాఫీకి దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అంతగా మానలేకపోతే.. ఉదయం పూట ఒక కప్పు మాత్రమే తాగాలని సూచిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ డ్రింక్స కొన్ని విటమిన్లు, ఖనిజాల శోషణను నిరోధిస్తాయి, ఇది దీర్ఘకాలంలో ఉబ్బరం, వాపుకు దారితీస్తుంది. జీవక్రియ తక్కువగా ఉండే వ్యక్తులు కెఫిన్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేరని నిపుణులు అంటున్నారు. దీంతో ఆందోళన, చికాకు వంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు.



ఆందోళనతో బాధపడే వ్యక్తులు.. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కెఫిన్ కొన్నిసార్లు భయాందోళన, వేగవంతమైన హృదయ స్పందన వంటి ఆందోళన లక్షణాలను ప్రభావితం చేస్తుంది. మీరు ఆందోళనతో బాధపడుతుంటే.. కాఫీకి దూరంగా ఉండండి. కెఫిన్ తలనొప్పి, అలసట, చికాకు, నిరాశకు కారణమవుతుంది. జీర్ణక్రియ సమస్యలున్న వారు కాఫీకి దూరంగా ఉంటే మంచిది. మరీ తప్పదనుకుంటే రోజుకు ఒక కప్పు మాత్రమే తీసుకోవాలి.

గర్భం ధరించిన మహిళలు... పాలిచ్చే తల్లులు కాఫీ తాగకపోవడమే మేలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ తాగాలనుకుంటే మాత్రం డాక్టర్ సలహాలు తీసుకోవాలంటున్నారు. ఎసిడిటీ సమస్యలు ఉన్నవారు కూడా కాఫీని దూరం పెట్టడం మేలు. ఒకవేళ కాఫీని కచ్చితంగా రుచి చూడాలనుకుంటే మాత్రం భోజనం చేసిన తర్వాత తాగడం మంచిది.

# పడుకున్న వెంటనే నిద్రపట్టాలంటే

కొందరికి పడుకోగానే నిద్రపడుతుంది. మరికొంతమందికి ఏం చేసినా నిద్రపట్టదు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. టెన్షన్స్, ఒత్తిడి, ఆలోచనలు, హెల్త్ ప్రాబ్లమ్స్ ఇలాంటి చాలా కారణాలే ఉన్నాయి. వీటన్నింటి దూరం చేసి హ్యాపీగా నిద్రపోవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి కారణంగా చక్కగా నిద్రపోతారు. అవేంటో తెలుసుకోండి. యోగా చేయడం వల్ల కూడా శరీరం, మనస్సు రెండూ హెల్దీగా మారతాయి. యోగాసనాలు చేస్తే ఒత్తిడి దూరమై చక్కగా నిద్రపడుతుంది. ఈ ఆసనాలు వేస్తే మానసిక ప్రశాంతంత పెరిగి నిద్ర బాగా పడుతుంది. ఇందులో ఎక్కువగా శవాసన, సేతు బంధాసనాలు ఉన్నాయి. మనం పడుకునే గది కూడా ప్రశాంతంగా ఉండేలా చూసుకోండి. పడుకునే రూమ్ వెలుతురు తక్కువగా ఉండాలి. దిండ్లు, బెడ్‌షీట్స్ క్లీన్ అండ్ నీట్‌గా ఉంటే హ్యాపీగా నిద్రపోతారు.

చమోమిలే టీ.. రాత్రి పడుకునే ముందు ఓ హెర్బల్ టీ తాగితే చక్కగా నిద్రపడుతుంది. కానీ, కొన్ని హెర్బల్ టీలు తీసుకుంటే చక్కగా నిద్ర వస్తుంది. అందులో భాగంగా చమోమిలే టీ తాగితే నిద్ర సామర్థ్యం మెరుగుపడుతుంది. ఇది నిద్రలేమికి చెక్ పెడుతుంది. మంచి సంగీతతం కూడా నిద్రని మెరుగ్గా మారుస్తుందని మీకు తెలుసా.. మంచి మైల్డ్ మ్యూజిక్ వింటుంటే హ్యాపీగా నిద్రపోతారు. అయితే పడుకోవడానికి రెండు గంటల ముందు వింటే మనసు ప్రశాంతంగా మారుతుంది. స్లీప్ మాస్క్ కారణంగా కూడా చక్కగా నిద్రపోతారు. పడుకోవడానికి గంట ముందుగానే టీవీలు, ఫోన్స్ దూరం పెట్టి స్లీప్ మాస్క్ వేసుకోండి. దీని వల్ల మీ కళ్ళు ఆటోమేటిగ్గా నిద్రకి రెడీ అయిపోయినట్లుగా ఉంటాయి. కాబట్టి, హ్యాపీగా నిద్రపోతారు. ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అయిపోతే త్వరగా పడుకుంటారని మర్చిపోవద్దు.






# ఈ ఆయిల్ రాస్తే 40లోనూ అందంగా..








స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఏ వయసులో అయినా అందంగా కనిపించాలని కోరుకుంటారు. ఈ నేపథ్యంలో 40 ఏళ్ళొచ్చాక స్కిన్ మెరవాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

కొన్ని నేచురల్ ప్రోడక్ట్స్ మిమ్మల్ని యవ్వనంగా, కాంతివంతంగా చేస్తుంది. అలాంటి కొన్ని ప్రోడక్ట్స్ గురించి తెలుసుకుని వాటిని ఫాలో అయితే చర్మాన్ని మెరిపించుకోవచ్చు. అలాంటి కొన్నింటి గురించి తెలుసుకుందాం.

ఇంటిలోనే చిన్నారులకు అవసరమైన ఆహారం తయారుచేసుకోవడం ఎలా??

ఐక్రీమ్.. ఐ క్రీమ్ అప్లై చేయడం వల్ల మీ ముఖంలో అత్యంత సున్నితమైన చర్మం. కాబట్టి, వాటిని కూడా కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దానికోసం ఐక్రీమ్ వాడడం చాలా మంచిది. దీని వల్ల కంటి చుట్టూ ఉన్న చర్మం ఈవెన్‌గా కనిపిస్తుంది.

నైట్ క్రీమ్.. ఇక నైట్ టైమ్ గ్రేప్ సీడ్ ఆయిల్ ఉన్న క్రీమ్స్, మాయిశ్చరైజర్స్ వాడడం మంచిది. దీని వల్ల స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటుంది. అందంగా కనిపిస్తుంది. కాబట్టి కచ్చితంగా క్రీమ్ వాడేలా చూసుకోండి.

ఎక్స్‌ఫోలియేషన్.. గ్లైకోలిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ సరిగ్గా పనిచేస్తుంది. ముడతలని తగ్గించి స్కిన్ మెరిసేలా చేస్తుంది. వారానికి 2 సార్ల కంటే ఎక్కువగా వాడొద్దు.


టోనింగ్.. సహజమైన రెటినోల్ ఉన్న టోనర్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల చర్మం కాంతివంతంగా, బిగుతుగా మారుతుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. ఇందులో నేచురల్‌గా ఉన్నవాటిని ఎంచుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయని గుర్తుపెట్టుకోండి.

మాయిశ్చరైజర్.. పగటిపూట ఎస్పీఎఫ్ ఉన్న మాయిశ్చరైజర్ రాయండి. యూవీఏ, యూవీబి ఉన్న మాయిశ్చరైజర్ చర్మాన్ని ఎండ నుంచి వచ్చే హానికరమైన ప్రభావాల నుండి కాపాడుతుంది.

క్లెన్సర్.. క్లెన్సర్‌లలో హైలురోనిక్ యాసిడ్ ఉన్న ప్రోడక్ట్ వాడొచ్చు. దీని వల్ల చర్మం హైడ్రేట్ అవుతుంది. దీని వల్ల చర్మంపై గీతలు, ముడతలు తగ్గుతాయి. చర్మాన్ని మెరుగ్గా చేస్తుంది.

విటమిన్ ఈ ఆయిల్.. విటమిన్ ఈ ఆయిల్ కూడా స్కిన్ టోన్‌కి మేలు చేస్తుంది. దీని వల్ల చర్మ క్యాన్సర్‌కి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, దీనిని కూడా రెగ్యులర్‌గా అప్లై చేయాలి.

# పెళ్ళి చేసుకోకపోవడమే మంచిది..



ప్రతి ఒక్కరి జీవితంలో ప్రేమ, రిలేషన్ షిప్ అనే ఫీలింగ్స్‌ని ఎంజాయ్ చేయాలనుకుంటారు. అయితే, కొంతమంది వీటిలోకి అడుగుపెట్టా లంటే భయపడుతుంటారు. దీనికి కొన్ని కారణాలు ఉన్నాయి. వాటి నుంచి ఎలా బయటపడాలో తెలుసుకోండి.



ఎవరు ఎవరితోనైనా ప్రేమలో పడొచ్చు. వారితో లైఫ్ స్టార్ట్ చేయొచ్చు. అయితే, రిలేషన్‌షిప్ స్టార్ట్ చేసే ముందు మీరు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలి. అప్పుడే అది హ్యాపీగా ఉంటుంది. కానీ, కొంతమందికి కొన్ని భయాలుంటాయి. దీనికి చాలానే కారణాలు ఉంటాయి. అలాంటి సమస్యలు ఏంటి. వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోండి.

ప్రశాంతంగా లేనప్పుడు.. ఏ పని చేసేప్పుడైనా మనం, మన మనస్సు ప్రశాంతంగా ఉండాలి. అప్పుడే ఆ రిలేషన్ బావుంటుంది. ఎంజాయ్ చేస్తారు. అలా లేనప్పుడు ఆ రిలేషన్ స్టార్ట్ చేసినా ఎంజాయ్ చేయలేరు. కాబట్టి, ఏ ఆలోచనలతోనో మీరు రిలేషన్‌షిప్ మొదలుపెట్టడానికి భయపడతారు. కాబట్టి, మీరు ఎప్పుడైతే మానసికంగా, శారీరకంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే రిలేషన్‌ని మొదలు పెట్టడం మంచిది.

కనెక్ట్.. ప్రేమైనా, పెళ్ళైనా సరే కాబోయే పార్టనర్‌తో కనెక్ట్ అయినప్పుడే సక్సెస్ అవుతుంది. కాబట్టి, మీకు ఇష్టం లేకపోయినా ఆ రిలేషన్‌లోకి వెళ్ళే బదులు సోలోగా ఉండడమే సో బెటర్ అనుకుంటారు. అలాంటప్పుడు, ముందుగా మాట్లాడండి. ఒకరికొకరు అర్థం చేసుకునే ప్రయత్నం చేసి తర్వాత రిలేషన్‌షిప్ మొదలుపెట్టండి.

అందరినీ చూసి..మన చుట్టూ ఉన్నవారు పెళ్ళి, ప్రేమలతో బిజీగా ఉన్నారు. మనం కూడా మనం కూడా మొదలెట్టాల్సిందేనని రిలేషన్ షిప్ స్టార్ట్ చేయొద్దు. ఇలాంటి కారణాలతో రిలేషన్ షిప్ స్టార్ట్ చేస్తే మీరు, మీతో పాటు మీ పార్టనర్ కూడా హ్యాపీగా ఉండలేరు. త్వరగానే బోర్‌గా ఫీల్ అయితే.. కొందరికీ ఏ పనులపైనా అయినా కూడా త్వరగా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. దీని వల్ల మీకు మీ రిలేషన్‌షిప్ కూడా బోర్ అనే ఫీలింగ్ వస్తుంది. కాబట్టి, అలా చేయకుండా కమిట్‌మెంట్‌గా ఉంటేనే ముందుకెళ్ళడం మంచిది.

స్వేచ్ఛగా ఉండాలనుకుంటే.. కొంతమందికి కమిటెడ్‌గా ఉండడం అస్సలు నచ్చదు. తమని వేరేవారు క్వశ్చన్ వేయకూడదు ఎలాంటి రిస్ట్రిక్షన్స్ ఉంచొద్దు. ఇలాంటప్పుడు మీరు అలాంటి రిలేషన్‌షిప్‌లోకి వెళ్ళకుండా ఉండడమే మంచిది. ఎందుకంటే సమస్యలు ఉంటాయి. కొన్ని బాధ్యతలు ఉంటాయి. వీటన్నింటిని మీరు హ్యాండిల్ చేయడం ఇబ్బంది గా ఫీల్ అవుతారు. కొంత మందికి ఎక్స్ తాలుకూ జ్ఞాపకాలు, ఆ ఆలోచ నలు ఉంటే అప్పుడే కొత్త బంధంలోకి వెళ్ళకపోవ డం మంచిది. దీంతో మీరు మానసికంగా కనెక్ట్ కాలేకపోవచ్చు. కాబట్టి, వీటికి దూరంగా ఉండడం మంచిది.





# హాయ్ నాన్న కాపీ అంటూ...

నాని, మృణాల్ ఠాకూర్ హీరో హీరోయిన్‌లుగా శౌర్యువ్ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'హాయ్ నాన్న'. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి సక్సెస్ సొంతం చేసుకుంది. తెలుగులో ఫీల్ గుడ్ మూవీస్ జాబితాలో చేరడం మాత్రమే కాకుండా, నానికి మరో కమర్షియల్ విజయాన్ని కట్టబెట్టింది. మృణాల్ ఠాకూర్‌ను తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గర చేసింది. అయితే సినిమా వచ్చి ఏడాది దాటిన తర్వాత ఒక కన్నడ నిర్మాత 'హాయ్ నాన్న' తన సినిమాకి కాపీ అంటూ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

నాని, మృణాల్ ఠాకూర్ జంటగా శౌర్యువ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'హాయ్ నాన్న'. తండ్రి, కూతురు సెంటిమెంట్‌తో రూపొందిన ఈ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ సినిమాను విడుదల చేశారు. కానీ తెలుగులో మాత్రమే ప్రేక్షకులను అలరించింది. ఒక తండ్రిగా నాని అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నాడు అంటూ ఫ్యాన్స్‌తో పాటు విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. 'సీతారామం'తో హీరోయిన్‌గా పరిచయం అయిన మృణాల్ ఠాకూర్ ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింతగా చేరువైంది. కొత్త దర్శకుడు శౌర్యువ్‌కి మంచి పేరును తెచ్చి పెట్టింది. అలాంటి 'హాయ్ నాన్న' సినిమా ఇప్పుడు కాపీ విమర్శలు ఎదుర్కోవడం హాట్ టాపిక్ అయింది.

కన్నడ మూవీ 'భీమ సేన నలమహారాజు' కథను కాపీ కొట్టి 'హాయ్ నాన్న' సినిమాని రూపొందించారని నిర్మాత పుష్కర మల్లికార్జునయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము నిర్మించిన సినిమా రీమేక్ హక్కులు కొనుగోలు చేయకుండానే హాయ్ నాన్న పేరుతో తెలుగులో తీసారని..

ఇంత నీచమైన పనులు ఎలా చేస్తారో అర్థం కాదని అన్నారు. ఈ మేరకు రెండు ఫోటోలను జత చేస్తూ ఆయన తన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. దీనికి హీరో నానీని కూడా ట్యాగ్ చేసారు. పుష్కర మల్లికార్జునయ్య ఓపెన్‌గా కాపీ ఆరోపణలు చేయడంపై హాయ్ నాన్న చిత్ర బృందం ఎలా రియాక్ట్ అవుతుందనేది అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

'భీమ సేన నలమహారాజు' విషయానికి వస్తే, 2020లో కరోనా సమయంలో కన్నడంలో రూపొందిన ఈ చిత్రం డైరెక్ట్ ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో అరవింద్ అయ్యర్, అరోహి, ప్రియాంక తిమ్మేష్ ప్రధాన పాత్రల్లో నటించారు. కథానాయకుడిని ఈ సినిమాలో పేరు గాంచిన చెఫ్‌గా చూపించారు. అనుకోకుండా తన లైఫ్ లోకి వచ్చిన ఒక అమ్మాయికి హీరో తన ప్రేమ కథను చెప్తాడు. ఆ తర్వాత ఇద్దరి జీవితాల్లో ఎలాంటి అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయనేది ఈ సినిమాలో చూపించారు. అయితే 'భీమ సేన నలమహారాజు', 'హాయ్ నాన్న' సినిమాల కథల్లో చాలా పోలికలు ఉన్నాయని నిర్మాత ఆరోపిస్తున్నారు. అనుమతి లేకుండా తమ స్టోరీని కాపీ చేసి సినిమా తీశారంటూ ఏకంగా నానీని ట్యాగ్ చేయడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

కాకతాళీయంగా కొన్ని సినిమాల కథలు కాస్త అటు ఇటుగా మ్యాచ్ అవుతుంటాయి. అదే ఇక్కడ జరిగి ఉంటుందని నేచురల్ స్టార్ ఫ్యాన్స్ అభిప్రాయ పడుతున్నారు. 'భీమ సేన నలమహారాజు' సినిమా కథకు 'హాయ్ నాన్న' సినిమాకి చాలా తేడాలు ఉన్నాయని అంటున్నారు. సినిమా స్టోరీ లైన్ ఒక్కటే అయినంత మాత్రాన కాపీ మరకలు అంటించడం ఎంత మాత్రం కరెక్ట్ కాదని కొందరు 'హాయ్ నాన్న' టీంకి సపోర్ట్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం దర్శకుడు శౌర్యువ్ పై విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి సినిమా విడుదలై ఏడాది దాటిన తర్వాత ఈ కాపీ వివాదం తెర మీదకు రావడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పుష్కర మల్లికార్జునయ్య ఇన్నాళ్లు ఎందుకు సైలెంట్ గా ఉన్నారనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. మరి కన్నడ నిర్మాత ఈ విషయంలో కాపీ రైట్ చట్టం కింద న్యాయ పోరాటం చేస్తారా? దీనిపై నాని టీమ్ స్పందిస్తుందా? ఈ వివాదం ఎంత దూరం వెళ్తుంది? అనేది చూడాలి.

# ఈసారి దుల్లగొట్టేయడం గ్యారంటీ!



అక్కినేని నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ ఇండియా సినిమా 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ లో రూపొందిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు నిర్మించారు. ఫిబ్రవరి 7న రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తెలుగుతో పాటుగా హిందీ, తమిళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. తమిళనాడులో కూడా ప్రమోషన్స్ స్టార్ట్ చేసారు. లేటెస్టుగా ఈ మూవీ సెన్సార్ ఫార్మాలిటీస్ కూడా కంప్లీట్ అయినట్లుగా తెలుస్తోంది.

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, నేచురల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'తండేల్'. వాలెంటైన్స్ వీక్ లో ఫిబ్రవరి 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి మంచి బజ్ ఉంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ మెటీరియల్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో టీమ్ జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకున్నట్లుగా తెలుస్తోంది.

'తండేల్' మూవీకి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికేట్ ఇచ్చినట్లుగా సమాచారం. అన్నీ కలిపి ఈ సినిమా నిడివి 2 గంటల 32 నిమిషాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఒక లవ్ అండ్ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్ కు ఇది సరైన రన్ టైం అనే అనుకోవాలి. ఇటీవల కాలంలో పెద్ద సినిమాలన్నీ దాదాపుగా 3 గంటల రన్ టైంతో వస్తున్నాయి. కొత్త సినిమా వస్తుందంటే చాలు.. మూడు గంటలకుపైగానే థియేటర్లో కూర్చోవాలని ఆడియన్స్ ఫిక్స్ అయ్యే పరిస్థితి వచ్చింది. నిడివి ఎక్కువ అవ్వడం వల్ల కొన్ని చిత్రాలకు అదనపు షో పడటం లేదు.

ఇవన్నీ ఆలోచించే ఇప్పుడు 'తండేల్' సినిమాని రెండున్నర గంటల (152 నిమిషాలు) లెన్త్ లోనే కట్ చేసారని తెలుస్తోంది. ఎక్కడా బోర్ కొట్టకుండా, స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకూ ఎంగేజ్ చేసేలా స్క్రీన్ ప్లే ఉంటుందని ఇన్సైడ్ వర్గాలు వెల్లడించాయి. సెన్సార్ టాక్ కూడా చాలా పాజిటివ్ గా ఉందని అంటున్నారు. నాగచైతన్య కెరీర్ లోనే బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చాడని, సాయి పల్లవితో కెమిస్ట్రీ అదిరిపోయిందని, చివరి 30 నిమిషాలు నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని రిపోర్ట్స్ పేర్కొన్నాయి. చందూ మొండేటి టేకింగ్, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ కూడా హైలైట్స్ గా నిలిచాయని చెబుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం జిల్లాలోని ఓ గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'తండేల్' సినిమా తెరకెక్కింది. గత రెండున్నరేళ్లుగా చైతన్య చాలా డెడికేటెడ్ గా ఈ ప్రాజెక్ట్ మీదనే వర్క్ చేస్తున్నారు. ఇందులో రాజు అనే ఒక మత్స్యకారుడు పాత్రలో చైతన్య నటించారు. ఇంతకుముందెన్నడూ చూడని విధంగా డీగ్లామర్ లుక్ లో కనిపించనున్నారు. ఈ సినిమాపై బోలెడన్ని ఆశలు పెట్టుకున్న చైతూ.. ఎక్కడికి వెళ్లినా ఈసారి దుల్లగొట్టేయడం ఖాయమని కాన్ఫిడెంట్ గా చెబుతున్నారు. దీనికి తగ్గట్టుగానే ఇప్పుడు సెన్సార్ టాక్ పాజిటివ్ గా రావడంతో, బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ అవుతుందని అక్కినేని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మొదట ఎవరితో?

ఇప్పటికే విశ్వంభర సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. 'విశ్వంభర' సినిమాను ముగించిన చిరంజీవి తదుపరి చేయబోతున్న సినిమా ఏంటా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే 'దసరా' చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, నాని నిర్మాణంలో సినిమాను చేసేందుకు చిరంజీవి ఓకే చెప్పారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో పాటు, ప్రీ లుక్ సైతం విడుదల చేశారు. షూటింగ్ ప్రారంభం అయ్యేది ఎప్పుడు అనేది చూడాలి. మరో వైపు సంక్రాంతికి వస్తున్నాం సినిమా విడుదలకు ముందే అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి సినిమా కమిట్ అయ్యారు. కథ దాదాపుగా ఫైనల్ అయ్యిందనే వార్తలు వచ్చాయి. తాజాగా సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ కావడంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి సినిమా మరింత కన్ఫర్మ్ అయ్యింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూల్లో, మీడియా సమావేశాల్లో చిరంజీవితోనే తన తదుపరి సినిమా అంటూ అనిల్ రావిపూడి అధికారికంగా ప్రకటించారు. అయితే అది ఎప్పుడు ప్రారంభం అయ్యేది క్లారిటీ ఇవ్వలేదు. మెగా ఫ్యాన్స్ మాత్రం చిరంజీవి, అనిల్ రావిపూడి సినిమా 2026 సంక్రాంతికి రావాలని కోరుకుంటున్నారు. మరో రెండు నెలల తర్వాత చిరంజీవితో అనిల్ రావిపూడి సినిమాను మొదలు పెట్టినా చాలా స్పీడ్‌గా సినిమాను పూర్తి చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రాగలరు. కానీ చిరంజీవి విశ్వంభర తర్వాత డేట్లు ఎవరికి ఇవ్వబోతున్నారు అనేది ఆసక్తికరంగా మారింది.

'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం నానితో ప్యారడైజ్ సినిమాను రూపొందిస్తున్నారు. ఆ సినిమా పూర్తి కావడానికి కాస్త సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. కనుక ఇప్పటికే ప్రకటించిన సినిమా కంటే ముందు ఇంకా ప్రకటించని అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి సినిమా చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాది విశ్వంభర సినిమా మాత్రమే చిరంజీవి నుంచి రానుంది. 2026లో సంక్రాంతి కానుకగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమా వచ్చే అవకాశాలు ఉంది. అదే ఏడాదిలో శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటించబోతున్న సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయి. సంక్రాంతికి వస్తున్నాం సినిమా సూపర్ హిట్ కావడంతో పాటు వరుస సక్సెస్‌లతో జోరు మీదున్న దర్శకుడు అనిల్ రావిపూడికి వెంటనే మెగాస్టార్ డేట్లు ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి చిరంజీవి ఆలోచన ఏంటి అనేది తెలియాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో చిరంజీవి లుక్ వైరల్ అయ్యింది. ఇంతకు ముందు సినిమాలతో పోల్చితే మరింత యంగ్‌గా చిరంజీవి కనిపిస్తున్నారు. రావిపూడి, శ్రీకాంత్ ఓదెల మంచి కథలతో బాస్‌ని చూపిస్తే ఫ్యాన్స్ అంతా ఫిదా కావడం ఖాయం.






# డబ్బులుంటే భూమి కొనుక్కోండి, ఫిక్స్డ్ డిపాజిట్ చేసుకోండి..

కేవలం డబ్బు ఉందని ఇండస్ట్రీలోకి రాకండని సలహా ఇచ్చాడు. అంబానీ, విజయ్ మాల్యా వద్ద చాలా డబ్బు ఉంటుందని, అయినా వాళ్లు సినిమాలు తీయడం లేదు.. ఎందుకంటే వాళ్లకి సినిమా ఇండస్ట్రీలో లాభాలు రావని తెలుసు అంటూ విశాల్ చెప్పుకొచ్చాడు. అంతే కానీ సినిమాల్లోకి వచ్చి పోగొట్టుకోకండని సలహా ఇచ్చాడు.

సినిమా పరిశ్రమలో సక్సెస్ రేటు చాలా తక్కువగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. వందల సినిమాలు వస్తే కనీసం పది సినిమాలు కూడా బ్లాక్ బస్టర్ హిట్లు అవ్వడం లేదు. సక్సెస్ రేట్ కనీసం ఐదు శాతం, పది శాతం కూడా ఉండటం లేదన్న సంగతి తెలిసిందే. మిగతా పరిశ్రమలతో పోల్చుకుంటే ఈ సినిమా పరిశ్రమలోనే సక్సెస్ రేటు తక్కువగా ఉంటుంది. ఇక ఇప్పుడు ఇదే విషయాన్ని విశాల్ మరోసారి మీడియా ముఖంగా చెప్పుకొచ్చాడు. తమిళ పరిశ్రమ గత ఏడాది చాలా నష్టపోయిందని అక్కడి ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ క్రమంలో విశాల్ స్పందించాడు. ఇదే మాట తాను గతంలో చెప్పానని అప్పుడు తనని విలన్‌లా చూశారని అన్నాడు. అన్ని పరిశ్రమల్లో కంటే సినిమా పరిశ్రమలోనే సక్సెస్ రేట్ తక్కువగా ఉంటుందని విశాల్ అన్నాడు. డబ్బులు ఎక్కువగా ఉంటే పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలి.. లేదంటే భూమి కొనుక్కోవాలి.. అంతే కానీ డబ్బులున్నాయని సినిమాల్లోకి రాకూడదు.. అంబానీ, విజయ్ మాల్యా వద్ద కూడా చాలా డబ్బులు ఉంటాయని, కానీ వారు సినిమాలు తీయరని, వారికి ఇందులో లాభాలు రావని తెలుసు కాబట్టే దూరంగా ఉంటారని విశాల్ అన్నాడు. కోలీవుడ్‌లో గత ఏడాది పెద్ద చిత్రాలన్నీ కూడా బోల్తా పడ్డ సంగతి తెలిసిందే. పాన్ ఇండియా చిత్రాలు, క్రేజీ కాంబినేషన్లు అంటూ కోలీవుడ్ కూడా కథను గాలికి వదిలేసింది. ఒకప్పుడు కోలీవుడ్ చిత్రాలకు మంచి బ్రాండ్ ఇమేజ్ ఉండేది. కానీ ఇప్పుడు కోలీవుడ్ చిత్రాల నాణ్యత తగ్గిపోయిందనే టాక్ వస్తోంది.తమిళ పరిశ్రమ కూడా మూసధోరణిలోకి వెళ్లిపోయిందని విమర్శలు వస్తూనే ఉన్నాయి. కోలీవుడ్‌కు కంగువా బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారిన సంగతి తెలిసిందే. పెద్ద హీరోలు అక్కడ ఆశించిన రేంజ్‌లో ఆడటం లేదన్న విషయం విధితమే.



# కేంద్రానికి విజయ్ సేతుపతి విజ్ఞప్తి

విజయ్ సేతుపతి ప్రస్తుతం నెట్టింట్లో చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. రీసెంట్‌గా ఓ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ సేతుపతి పాన్ కార్డ్ విషయంలో కేంద్రాన్ని ఓ రిక్వెస్ట్ చేశాడు. తమిళ భాషలోనూ పాన్ కార్డ్ ఉండాలని, ఇప్పటి వరకు కేవలం హిందీ, ఇంగ్లీష్‌లోనే ఉందని, ఆ భాషలు రానివారికి ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని, అందుకే తమిళ భాషలోనూ అందుబాటులోకి తీసుకు రావాలని కోరాడు.

విజయ్ సేతుపతి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి తన వైపు నుంచి ఓ రిక్వెస్ట్ పెట్టాడు. పాన్ కార్డుని తమిళ భాషలోనూ పొందు పర్చాలని కోరాడు. ఇంత వరకు పాన్ కార్డులో హిందీ, ఇంగ్లీష్ మాత్రమే ఉందని, ఆ భాషలు రాని వాళ్లు వాటిని తెలుసుకోలేరు, వాడుకోలేరు.. అందుకే తగిన మార్పులు చేయండి అంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేశాడు.

విజయ్ సేతుపతి ప్రస్తుతం బిగ్ బాస్ షోను కంప్లీట్ చేసుకుని తన సినిమాలతో బిజీగా ఉన్నాడు. కమల్ హాసన్ తన సినిమా షూటింగ్‌ల షెడ్యూల్స్ వల్ల ఈ ఎనిమిదో సీజన్‌ను హోస్ట్ చేయలేకపోయాడు. దీంతో విజయ్ సేతుపతి హోస్ట్ పగ్గాల్ని చేపట్టాడు. విజయ్ సేతుపతి తన స్టైల్లో ఈ హోస్టింగ్‌ను అదరగొట్టేశాడు. ఇప్పుడు బిగ్ బాస్ షో నుంచి విజయ్ సేతుపతి బయటపడ్డాడు. తన సినిమాలతో బిజీగా ఉన్నాడు.

రీసెంట్‌గానే విజయ్ సేతుపతి విడుదల పార్ట్ 2 వచ్చింది. ఈ మూవీకి మంచి టాక్ వచ్చింది. కానీ ఆ రేంజ్ కలెక్షన్‌లు మాత్రం రాలేదని సమాచారం. కోలీవుడ్‌లోనూ ఈ మూవీ కమర్షియల్‌గా బ్లాక్ బస్టర్ రిపోర్టుని సాధించలేదని టాక్. విడుదల పార్ట్ 1, విడుదల పార్ట్ 2 రెండూ కూడా మంచి ప్రయత్నాలే అని, టెక్నికల్‌గానూ సినిమా బ్రిల్లియంట్ అని అంతా పొగిడేశారు. వెట్రిమారన్ మార్క్ మూవీస్‌గా ఈ రెండు చిత్రాలకు మంచి మౌత్ టాక్ వచ్చింది. కానీ అవన్నీ కూడా కాసుల రూపంలో మారలేదు.

విజయ్ సేతుపతి మళ్లీ తెలుగులో సినిమాను అంగీకరించలేదని సమాచారం. ఉప్పెన తరువాత చాలా మంది కథ చెప్పారట. కానీ విజయ్ సేతుపతి మాత్రం చాలా సెలెక్టివ్‌గా సినిమాల్ని ఎంచుకుంటున్నాడు. పాన్ ఇండియా వైడ్‌గా క్రేజ్‌ను దక్కించుకున్న విజయ్ సేతుపతి విలన్, హీరో ఇలా ఏ కారెక్టర్ అని కాకుండా.. కథ, తన పాత్రకి ఉన్న ఇంపార్టెన్స్ చూసి సినిమాల్ని ఎంచుకుంటున్నాడు.



# చాలా ఏడ్చా

రవితేజ ఖతర్నాక్ మూవీ అప్పట్లో ఎంతటి హైప్‌తో వచ్చిందో అందరికీ తెలిసిందే. అయితే ఆ మూవీ అంచనాల్ని అందుకోలేక చతికిల పడిపోయింది. కమర్షియల్‌గా డిజాస్టర్ అయింది. ఈ మూవీతో అమ్మ రాజశేఖర్ కూడా డౌన్ అయిపోయాడు. అసలే విక్రమార్కుడు తరువాత రవితేజ సినిమా కావడం, రణం తరువాత అమ్మ రాజశేఖర్ తీస్తున్న చిత్రం కావడంతో ఖతర్నాక్ మీద ఓ రేంజ్ అంచనాలుండేవి.

అమ్మ రాజశేఖర్ కొరియోగ్రాఫర్‌గా టాప్ పొజిషన్లో ఉన్న టైంలోనే దర్శకుడిగా మారాడు. రణం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు. అయితే ఆ వెంటనే మళ్లీ ఖతర్నాక్ అంటూ ఓ డిజాస్టర్ మూవీని ఇచ్చాడు. ఇది డిజాస్టర్ అంటే అమ్మ రాజశేఖర్ ఒప్పుకోడు. యావరేజ్ సినిమాని తన వాదాన్ని వినిపిస్తుంటాడు. అయితే అప్పుడు అమ్మ రాజశేఖర్, రవితేజ క్రేజీ కాంబినేషన్ మీదున్న అంచనాల్ని ఖతర్నాక్ ఏ మాత్రం అందుకోలేకపోయింది. అలా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆ టైంలో చతికిలపడిపోయింది.

ఆ తరువాత అమ్మ రాజశేఖర్ హీరోగా ట్రై చేసినా, దర్శకత్వంలో సినిమాలు రిలీజ్ చేసినా కూడా అంతగా క్లిక్ కాలేదు. బిగ్ బాస్ షోలో అమ్మ రాజశేఖర్ రావడంతో మళ్లీ తెలుగు ఆడియెన్స్ నోళ్లలో నానుతూ వచ్చాడు. ఇక ఇప్పుడు అతను తన కొడుకుని హీరోగా పెట్టి తల అనే సినిమాను తీశాడు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తెలుగు మీడియాతో అమ్మ రాజశేఖర్ ముచ్చట్లు పెడుతూ అనేక విషయాల్ని పంచుకున్నాడు.

ఈ క్రమంలో ఖతర్నాక్ నాటి సంగతుల్ని పంచుకున్నాడు. రణం సినిమా టైంలో తనకు ఎలాంటి రిస్ట్రిక్షన్స్ ఉండేవి కావట. ఇన్ని రోజుల్లో తీయాలని ఏం ఉండేది కాదట. కానీ ఖతార్నాక్ టైంకి వచ్చే సరికి నిర్మాత ఎక్కడి నుంచో వడ్డీకి డబ్బులు తెచ్చుకోవడం, ఫాస్ట్ ఫాస్ట్‌గా సినిమా కావాలని అనేవాడట. దీంతో తనకు తెలియకుండానే సినిమాను ఎడిటింగ్ కూడా చేసేశారట. తాను ఓ వైపు షూటింగ్ చేస్తుంటే.. తనకు తెలియకుండానే తన కో డైరెక్టర్ డబ్బులకు ఆశపడి తనకు ద్రోహం చేశాడని వాపోయాడు. ప్రసాద్ ల్యాబ్‌లో తాను ఏడుస్తూ ఉండేవాడ్నని, సినిమా బాగానే వచ్చిందంటూ రవితేజ ఓదార్చేవాడట. ఫస్ట్ హాఫ్‌లో ఉన్న మ్యూజికే సెకండాఫ్‌లో పెట్టి.. ఇష్టమొచ్చినట్టుగా ఎడిట్ చేసి రిలీజ్ చేశారని అమ్మ రాజశేఖర్ చెప్పాడు. అదే సినిమాను తాను ఎడిట్ చేసి టీవీల్లో వదిలానని, దానికి మంచి రెస్పాన్స్ వచ్చిందంటూ అమ్మ రాజశేఖర్ తెలిపాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,